Regd. No. H 18 విడిప్రతి 0–30 పై 11–7–69 శుక్రవారం

ఫ్యాన్సీ వెరైటీస్

కావలివీధి–నెల్లూరు

మావద్ద రెడిమేడ్ నూలుచీరలు, వాయిల్ నూలుచీరలు, వేమ్మిలాంటు చీరలు, బాయిలెట్ బాక్సులు, మేకప్ సామానులు వగైరా వస్తువులు, గాజులు మొదలగు ఫ్యాన్సీసామానులు సరసమయిన ధరలకు విక్రయించబడును.

అన్నీ బొంబాయి వస్తువులే.

జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 28

నెల్లూరు వెంకటేశ్వరలో

12–7–69 తేది

శనివారం నుండి

రాజ్ కపూర్ రంక్

నిర్మాత: ఎల్.వి. ప్రసాద్, దైరెక్షన్: ప్రసాద్

సంగీతం: లక్ష్మీకాంత్–ప్యారేలాల్

హృదయాలను కదలించే దృశ్యాలతో కూడిన ఈస్ట్‌మన్ కలర్ హిందీచిత్రం

గతవారమంతా హైదరాబాదు ఢిల్లీల్లో

మన కాంగ్రెస్ నాయకుల చిత్రమైన నాటకం!

మొత్తంమీద ముఖ్యమంత్రిగారు, వారి అనుచరుల పత్రికలూలంగా నైతేనేమి, స్వయంగా నైతేనేమి తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారు, రాజీనామా ఉద్దేశాన్ని విరమించుకున్నారు. పార్టీ కూడా వారి నావిధంగా చేయమన్నది. రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొన్న తరువాత తగిన సమయంచూసి కొత్త నాయకత్వం ఎన్నికకు, వీలయితే తెలంగాణా వ్యక్తిని నాయకునిగా ఎన్నుకొనడానికి వీలుగా బాధ్యతలను నిర్వర్తించమని ముఖ్యమంత్రిని పార్టీ అభ్యర్థించింది. అందుకాయన సమ్మతించారు.

ఆయన శాంతిభద్రతలు నెలకొల్ప గలిగిన అనంతరం అసలు నాయకత్వంలో మార్పురానవసరమే వుండదు. ఈ నాటి వరకే ఆనాడుకూడా పార్టీలో బ్రహ్మానందరెడ్డిగారికి మెజారిటీ వుండితీరుతుంది. ఈ నాటివలెనే ఆనాడుకూడా, ఆయన అనుయాయులు, సహచరులు– మీరు మమ్మల్ని వీడి వెళ్లకండి–అని చిత్తశుద్ధితో, మిక్కిలి మిక్కిలిగా అభ్యర్థించవచ్చును. కనీసం వారికోసమైనా ఆయన తన నిశ్చయాన్ని మరొక్కసారి మార్చుకోవలసిరావచ్చు.

అసలు పార్టీ నాయకత్వంలో తెలంగాణాకు అనుకూలంగానో మరో విధంగానో మార్పురావలసిన అవసరం మాత్రమేముంది? అలాఅని కాంగ్రెస్‌పార్టీ తీర్మానించడమెందుకు? తీర్మానించి, ఆ మార్పు ఆనాడుకాదు మరెప్పుడో, బ్రహ్మానందరెడ్డిగారే తీసుకోరావాలనడ మెందుకు? అందులో కిటుకు ఆ కాంగ్రెస్ పార్టీవారికే తెలియాలి!

ఎవరేమన్నా, ఆనాడు తెలంగాణా అంతా అట్టు వుడికినట్లు వుడికిపోతున్నది. దీనికి బాధ్యులెవరూ అని కాదు ఈనాటి ప్రశ్న. ఈ వుద్రిక్త పరిస్థితిం చల్లార్చడమెలా, సోదరులుగా కలిసి మెలిసి వుండవలసిన ఆంధ్ర, తెలంగాణా ప్రజల్లో సఖ్య

> ## మా హైదరాబాదు విలేఖరి

తను, స్నేహాన్ని పరస్పర విశ్వాసాన్ని పెంపొందించడమెలా – ఇదీ ఈ నాటి ప్రశ్న.

తెలంగాణాకు సంబంధించిన పెక్కు సమస్యలు వున్నాయి. వాటిని పరిష్కరించాలంటే శాంతి భద్రతలు కావాలి. శాంతి భద్రతలు కావాలంటే అవి పరిష్కారం కావాలి. అనుమానాలనుంచి ఇవి పరిష్కారంకాలేదు, పైగా వీటిలో కొన్నిచాలా జటిలమైపోయాయి అన్నారు ఒక్క తెలంగాణా ప్రజలకు తృప్తి కలిగితే చాలను కున్నది ఆనాడు ఆంధ్ర ప్రజలకుకూడా తృప్తికరంగావుంటేగాని రాష్ట్రంలో అందరికీ ఆదరణయోగ్యంగా వుండదు. ఈ పరిస్థితిలో కనీసం తెలంగాణా వారికి పార్టీ నాయకత్వం పరిపాలనాబాధ్యతను ఒప్పగించినట్లయితే, కనీసం ఆందోళన తగ్గి, ప్రశాంత వాతావరణంలో అన్ని విషయాలను సాకల్యంగా పరిశీలించి ఒక నిర్ణయానికి రావచ్చునని కొందరు తలచారు. సమైక్యతకు అవసరమైతే రాజీనామాకివ్వడానికి సంసిద్ధమేనని ముఖ్యమంత్రికూడా ప్రకటించారు. కనుక నాయకత్వం మార్పుకు వీలుగా రాజీనామా పెట్టారని అందరూ తలచారు. కాని ఈ రాజీనామా ఢిల్లీ చేరిందో లేదో అప్పుడే, అందుకు విరుద్ధంగా ప్రకటనలు ప్రారంభమయాయి. రాష్ట్రమంతటా కాంగ్రెస్ శాసనసభ్యులు టెలిగ్రాములు పంపిందారు. కొందరు పనికట్టుకొని ఢిల్లీపోయి మా ముఖ్యమంత్రిని తొలగించవద్దని గగ్గోలు పెట్టారు– అలా రాజీనామా చేయమని ఢిల్లీలో ఏ నాయకులో కోరినట్లు! ఇటీవల ఇక్కడికి నమ్మకంగా చేరిన వర్తమానం ప్రకారం, తెలంగాణా మంత్రులు రాజీనామా పెట్టారు, నేనుకూడా పెట్టదలచుకున్నానని ముఖ్యమంత్రిగారు మొరార్జీభాయిని అడిగారని, ఆయన సరే నన్నారని, నిజలింగప్పగారు కూడా సమ్మతించారని తెలుస్తున్నది.

ఇంతలోనే మళ్ళీ ముఖ్యమంత్రిగారే తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారు. మీరు ఇంతకాలం, ఆరు మాసాలకు మించి, శాంతి భద్రతలు నిల్పలేకపోయామంటే వద్దన్న వారెవరు?

క్రితం వారమంతా రాజధానిలో, ఢిల్లీలోకూడా చిత్రమైన నాటకం ప్రదర్శించారు మన కాంగ్రెస్ నాయకులు.

కాని కాంగ్రెస్‌పార్టీ కాని, రాష్ట్ర నాయకులు గానీ, అగ్రనాయకులు గానీ ఇందులోవున్న ప్రమాదాన్ని గుర్తించినట్లు లేదు.

శాంతి భద్రతలు నెలకొల్పడం కష్టం కాదు. ఎంతటి ప్రజా ఉద్యమాన్నైనా, పోలీసు మిలిటరీ సహాయంతో అణచి వేయవచ్చును. కాని దురదృష్టవశాత్తు ప్రజల్లో దినదినం ప్రగాఢమైపోతున్నది పరస్పర అనుమానం, ఒకరకంగా ద్వేషం కూడా. వీటినెలా అరికట్టడం, ఎలా తొలగించడం? ఒకే ఆఫీసులో తెలంగాణా–ఆంధ్ర ఉద్యోగులు కలిసి నిర్భయంగా, సంశయాలు శంకలులేకుండా పనిచేయగలగడ మెలా?–గడుస్తున్న ప్రతిరోజూ అలాంటి వైషమ్యం పెరిగిపోతున్నది. కేవలం విద్యార్థులు, నిరుద్యోగులైన రాజకీయ వేత్తలను దాటి మేధావి వర్గాలను సాధారణ ప్రజలను కూడా ఈ వేర్పాటు భావం ముంచెత్తుతున్నది.

కేవలం బలప్రయోగంచేసి, ఉద్యమాన్ని అణచివేస్తే ప్రజల హృదయాల్లో పాదుకొనిపోయే భావాలను తొలగించే దెవరు?

తెలంగాణా అదనపు నిధులు, అభివృద్ధి పథకాల విషయమెట్లా ఉన్నా, తెలంగాణాకు అన్యాయం జరుగుతున్న దన్న భావం తెలంగాణా అంతటా బాగా వుంది. అంతకంటె హెచ్చుగా, తామే నాటికైనా రెండవ తరగతికి చెందినవారు

—తరువాయి 8 వ పేజీలో

బాలిరెడ్డిపాళెంలో

ప్రభుత్వ బాలుర హాస్టలు

కోట పంచాయతీ సమితిలోని బాలిరెడ్డిపాళెంలో ముప్పది మంది బాలురకు ప్రభుత్వ బాలుర హాస్టలు మంజూరైనది. ఈ వసతి గృహములో చేరగోరువారు 15–7–69 తేదిలోగా కోట సమితి కార్యాలయమునకు ధరఖాస్తులు అందచేయవలెను. అర్హతకల్గిన అభ్యర్థులను 16–7–69 తేది బాలిరెడ్డిపాళెంలో ఎన్నికచేయబడును.

ఇట్లు,

టి. గోపాలకృష్ణదాసు,

బ్లాక్‌డెవలప్‌మెంటు ఆఫీసరు, పంచాయతి సమితి, కోట.

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

ఈసారి ఖాయమేనా?

ఇటీవల మంత్రివర్గ విస్తరణ ప్రస్తావన వచ్చినపుడల్లా మన ఆనం సంజీవరెడ్డి పేరు వినబడుతున్నది. రేపు 16 తేదో, 19 తేదో ప్రమాణస్వీకారం చేయబోయే 30 – 40 మంది మంత్రుల్లో సంజీవరెడ్డి ఒకరుగా వుండటం ఖాయమని విశ్వసనీయంగా తెలుస్తున్నారు. మనం తథాస్తు అందాం!

కొత్తపాళెం కొట్లాట

నెల్లూరు తాలూకా కొత్తపాళెం పాలెంలో 9 తేది వుదయం కాల్వనీటి వివాదంలో పొట్టిపూడికి చెందిన టంగుటూరు వెంకటకృష్ణారెడ్డి మనుషులు–కొత్తపాళెం రైతులమధ్య జరిగిన ఘర్షణలో దువ్వూరు రామస్వామిరెడ్డి అనే కొత్తపాళెం రైతుకు బలమైన గాయాలుతగిలి, స్పృహతప్పిన స్థితిలో నెల్లూరు పెద్దాస్పత్రిలో చేర్పించినాడు. మరో నలుగురుకూడా ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు. దువ్వూరు చంద్రశేఖరరెడ్డి మరో ముగ్గురికి కూడా గాయాలు తగిలాయి. టంగుటూరు కృష్ణారెడ్డివర్గంలో ఒకరిద్దరికికూడా దెబ్బలు తగిలినట్లు తెలుస్తున్నది.

టంగుటూరు కృష్ణారెడ్డి హక్కు లేకుండా కాల్వనీటిని అడ్డగించి పారించుకుంటుండగా తాముపోయి ఆక్షేపణతెల్పామని, దాంతో తమపైబడి కొట్టారని, తాము అటువంటి సంఘటనను వూహించనుకూడా లేదని దువ్వూరు చంద్రశేఖరరెడ్డి చెప్పారు. ప్రమాదకరమైన గాయాలకు గురియైన దువ్వూరు రామస్వామిరెడ్డి (బక్కిరెడ్డి) ని తీసుకొస్తుంటే పొట్టిపూడి వీధిలో బండి అడ్డంవుంచి కారును పోనివ్వలేదని, తామంతా పొట్టిపూడివారిని కాలికర్తి ఆన్ ఎక్కితే దాన్ని కొంతసేపు కదలనివ్వలేదని కూడా చంద్రశేఖరరెడ్డి అన్నారు.

పోలీస్ విచారిస్తున్నది. ఈ వర్గాల్లో ఇంతవరకు అరెస్టులేమీ జరిగినట్లు లేదు.

విద్యార్థి ఆత్మహత్య

శ్రీ అత్తివరపు దశరథరామరెడ్డి కుమారుడు; ఆంటే స్వర్గీయ అత్తివరపు మోహనమ్మ పుత్రుడు– 16 ఏళ్ల యువకుడు, శ్యామప్రసాదరెడ్డి 10 వ తరగతి ఫెయిల్ అయిన అవమానంతో 9 తేది విషం పుచ్చుకొని ఆత్మత్యాగం చేసుకున్నాడు.

శ్యామప్రసాద్ విషపదార్థం చేతబుచ్చుకొని ఒంటరిగా నడచిపోయి, మాదలాగూడూరువద్ద పొలంలో, అదిపుచ్చుకొని అనామకంగా అనాదరంగా ఆ ఎండలో కొట్టుకలాడి కొట్టుకలాడి ప్రాణాలు వదిలాడట. ఆ విషాద సన్నివేశాన్నిగూర్చి చెప్తుంటే విన్నవారికే గుండె నీరైపోతున్నది; ఇక తల్లి దండ్రుల విలాపం చెప్పాలా? పుత్రశోకంలోవున్న రామయ్యకు మా సానుభూతి తెలియ చేస్తున్నాము.

రోజూ 3 ఆటలు. — ఆదివారం 4 ఆటలు.

నెల్లూరు శ్రీ లీలామహల్‌లో

10–7–69 తేది గురువారంనుండి

"ది బైబిల్"

ఆటల టైము: ఉ. 3-00, సా. 6-30, రా. 9-45.



సృష్టిప్రారంభము–ఆడామ్ హవ్వ–ప్రసిద్ధ నోవా హూ పడవ–సొదమ గొమర్రా నాశనము–బాబేలు గోపుర నిర్మాణము ఇంకను బైబిల్ పవిత్ర గ్రంథమునందలి అనేక సంఘటనలు కనులకు కట్టినట్లు చిత్రించబడిన గొప్ప చిత్రము. (కలర్ —సినిమాస్కోప్)

కుటుంబసమేతముగ చూడవలసిన మహత్తర చిత్రం.

M. K. R. High School
Indukurpet, Nellore Dt.

WANTED

One experienced Headmaster.
One B. E.d., Assistant Physical sciences
One B. Ed., Assistant Natural Sciences
One Physical Education Teacher.

Applications should reach the correspondent on or before 17th July 1969 extending a copy to the District Educational Officer, Nellore.

Notice of
Retirement of Partners

Notice is hereby given as required under Section 32(3)63 and 72 of the Indian Partnership Act, 1932.

That we, Pulim Narayanamma, wife of Venkatasubba Reddy and Anam Sankaramma, wife of Bheema Reddy, retired on 22-3-1969, as per the preliminary decree in O. S. No. 10/69, Sub-court. Nellore from the firm Bharat Engineering Contractors, Nellore consisting of Molakala Gopala krishna Reddy, Varidireddy Gopal Reddy, Punuru Balamma, Muppavarapu Leelavathi Vadlapudi Hemachandra Babu and ourselves under articles of Partnership dated the tenth day of July 1967, hither to carrying on business at Nellore and other places under the style of M/s Bharat Engineering Contractors and registered with the Registrar of Firms and we shall not be liable for any act done by the said M. Gopalakrishna Reddy, V. Gopala Reddy, P. Balamma, M. Leela vathi and V. Hemachandra Babu or any of them or anybody acting on their behalf or on behalf of the reconstituted firm after the date of retirement. All debts, if any, owing by the firm will be paid by the aforesaid partners who alone will continue to carry on the business under the old style M/s Bharat EngineeringC ontractors.

—Pulim Narayanamma,
Anam Sankaramma

దరిశి డి॥ ము॥ కోర్టులో
M. Sc. No. 229 of 1967.
E. P. No. 144 of 1968
బంగుటూరి ఆదిశేషయ్య —వాది.
ప్రత్తి సుబ్బాయమ్మ —ప్రతివాది.

ఈ వెంబడిన ఉగుడ షెడ్యూలు దాఖలా ఆస్తి ఈ కోర్టు యెదుట 21-7-69 తేదీన వేలం జరుగును. దరిశి తా॥ రామాపురం గ్రామంలో నెం. 201 రు పట్టా దాఖలా సర్వే నెం. 39/2 రు, యం 0-60 ట్లు నాగాగల భూమికి హద్దు :- [తూ] అనాధీనం [ద] కనుమర్లపూడి యల్లయ్య భూమి [ప] ప్రత్తి సత్యనారాయణ భూమి [ఉ] అనాధీనం చెక్కోండి యం 0-60 సెంట్లు లేక (0.243 హె) క్రయం రు. 400/-

—సి. పురుషోత్తంరావు—వాదివకీలు.

NOTICE OF
Retirement of Partners

Notice is hereby given as required under sections 32 (3) 63 and 72 of the Indian Partnership Act 1932.

That we Pulim Venkatasubba Reddy, son of China Penchalu Reddy and Anam Sankaramma wife of Bheema Reddy retired on 22-3-69 as per the priliminary decree in O. S. No. 11/69. Sub-court, Nellore from the Firm Royala Seema Spun Pipe Company, Nellore consisting of Molakala Gopalakrishna Reddy, Varidireddy Nirmalamma, Punuru Balamma, Muppavarapu Leelavathi, Vadlapudi Hemachandra Babu and ourselves under articles of partnership dated the tenth day of July, 1967 hitherto carrying on business at Nellore and other places under the Style of M/s Royala Seema Spun Pipe Company and Registered with the Registrar of Firms and we shall not be liable for any act done by the said M. Gopalakrishna Reddy, V Nirmalamma, P. Balamma, M Leelavathi and V Hemachandra Babu or any of them or any body acting on their behalf or on behalf of the reconstituted firm after the date of retirement. All debts if any owing by the firm wlll be paid by the aforesaid partners who alone will continue to carry on the business under the old style M/s Rayala Seema Spun Pipes and Company.

Pulim Venkatasubba Reddy
Anam Sankaramma.

వధువు కావలెను

ప్రస్తుతం ఉత్తరదేశమందు ఉద్యోగం చేస్తున్న మెకానికల్ ఇంజనీరు (25) నకు రెడ్డవధువు కావలెను. పూర్తి వివరములతో వధువు తల్లిదండ్రులు క్రింది అడ్రసుకు తెలుపవలెను.

Advt. Box No. 176,
The Zamin Ryot,
Nellore (A. P.).

రాజమండ్రి 1-వ అడిషనల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో
Sc. No. 772 of 1968.
మద్దాల వెంకటరత్నం అండ్ కో., రిజిష్టర్డు ఫరం-బై-పార్టనరు మద్దాల వెంకటరత్నం .... —వాది.
(1) కోయంబత్తూరు మురగలాన్మిల్లు
(2) శీతారామ పిఆర్సిన్ - కోయంబత్తూరు ... —ప్రతివాదులు.

— నోటీసు —

పై నెంబరు దావాలో 2-వ ప్రతివాదికి యెన్నిసార్లు నమను చేసిన పుచ్చుకొనక త్రిప్పిచేయుచున్నందున నదరు ప్రతివాది నమను యిత్తము 18-7-1969 తేదీకి వాయిదా వేసినారు. నదరు తేదీన మీకు యేదైనా అక్షేపణ యున్న నదరు పైకోర్టుకు పగలు 10 గంటలకు హాజరై మీకు గల అక్షేపణ తెలియపర్చుకోవలెను. లేని యెడల మీ గైర్హాజరుగా తీర్పుచెప్పబడును.

—ఎ. భీమేశ్వరరావు,
వాది అడ్వకేటు - రాజమండ్రి.

★ జమీన్‌రైతు ★
శ్రీ సౌమ్య అధిక ఆషాఢ బహుళ ద్వాదశి శుక్రవారం 11-7-1969

కండ్లు తెరవాలి!

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాదు, పార్లమెంటుసభ్యుడు శ్రీ ఏ.కె. గోపాలన్ గారల ప్రకటన చూచినతర్వాత ప్రజలకు కనువిప్పు కలుగవలసిన అవసరం ఎంతగావుంది; దేశం ప్రమాదం వైపుకు ఏ విధంగా నెట్టబడుతున్నదో వివరించి చెప్పవలసిన అవసరంలేదు. అంతేకాదు; కాంగ్రెసుమీదవున్న ద్వేషంతో కమ్యూనిస్టులకాళ్లు కడుగుటకు సిద్ధపడుతున్న ప్రజాస్వామ్యపార్టీలను ఆ కడ్డను అతివాద కమ్యూనిస్టు నాయకుల ప్రకటన బుద్ధితో మెలగమని హెచ్చరిస్తున్నది. ఏమైనా స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను, ప్రజాస్వామ్య మనుగడను అభిలషించే ప్రతి ఒక్క భారతపౌరుడు కండ్లు తెరవాలి, అరమిదక్షైనా ఆవేశంతో వర్తించాలి.

తమపార్టీకి భారత రాజ్యాంగంమీదనే విశ్వాసం లేదని ఈ నాయకులు స్పష్టంగా ప్రకటించారు. ప్రజాస్వామ్య యంత్రాంగాన్ని పూర్తిగా వినియోగించుకొని అధికారాన్ని కైవసం చేసుకొని లోపలినుండే రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడం తమ ఎత్తుగడ అని వారు చెబుతున్నారు. భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య ధనస్వాముల శ్రేయస్సు కాపాడుటకు ఉద్దేశింపబడిందని వారు అభిప్రాయ పడుతున్నారు. కేరళలో గాని, పశ్చిమ బెంగాల్‌లో గాని అతివాద కమ్యూనిస్టు మిత్రుల వ్యవహార్య లండేవి ప్రజల కోర్కెలు తీర్చడానికి కాదని, వారి అసంతృప్తిని పెంచడానికి ఆ పార్టీ అగ్రనాయకుల వుద్దేశ్యం. తమ మిత్రుల వ్యవహారాలలో భాగస్వాములైన ఇతర పార్టీలు తమ ఈ విధానాన్ని అంగీకరించినా అంగీకరించక పోయినా లక్ష్యపెట్టేది లేదు పొమ్మనికూడా ఆ నాయకుల ప్రవాక.

ఎంత గర్వంగా, అహంకార పూరితంగా వుందో చూడండి ఈ ప్రకటన! ఇది రాజకీయవాదులు చేసే మామూలు ప్రకటన కాదు; ఆవేశంతో, వుద్రేకంతో అరిగిన ప్రకటన కూడా కాదు; దీర్ఘంగా ఆలోచించి, చర్చించి, నిర్ణయానికి వచ్చి, అవకాశమై బయట పెట్టుటకు అనువైన తరుణమైనదన్నప్పుడు బాహాటంగా చేసిన ప్రకటన. దీని ప్రకటనీకూడా అనలేము; ఓక సవాలు. కాంగ్రెసుకు సవాలు కాదు, కాంగ్రెస్ ప్రభుత్వాలకు సవాలుకాదు, ఇతర పార్టీలకు కైతం సవాలుకాదు; ఇది దేశానికే సవాలు, దేశ భద్రతకే సవాలు. ప్రజలకే సవాలు, ప్రజాస్వామ్యానికే సవాలు. ఒకవిధంగా నంబూద్రిపాద్ గోపాలన్‌గారల ప్రకటన దేశ ప్రజలకు మేలుకొల్పు లేకా మేరనేమో!

రాజ్యాంగం పట్ల విశ్వాసము ప్రకటిస్తూ ప్రమాణ స్వీకారం చేసిన నంబూద్రిపాద్-గోపాలన్‌గారలు బాహాటంగా వ్యవహరించడంలో ఆశ్చర్యంలేదు. దేశద్రోహానికి తలవడ దల్చుకున్నవారికి ప్రమాణభంగం అతి స్వల్ప విషయం. కమ్యూనిస్టులందరికీ ప్రజాస్వామ్యం మీద వారి విశ్వాసం తెలిసి వారికే అధికారాన్ని అప్పగించే ప్రజలు తప్పకుండా; తుపాకీ గొట్టంనుండే రాజ్యాధికారం అనే సిద్ధాంతమును బహిరంగంగా చెప్పుకొంటూ, ఆ వ్యక్తులను క్రియారూపంలో పెడుతున్నారు చూచి సహిస్తున్న ప్రభుత్వాల పొరపాటు కంటే; నంబూద్రిపాద్ వంటివారు రాజ్యాంగాన్ని పరిహాసం చేయడం పెద్ద తప్పు అని మా వుద్దేశ్యం. ప్రజలు ఇప్పటికైనా కమ్యూనిస్టుల కపట నాటకాన్ని, మోసాన్ని గ్రహించాలె, వారిమీదవున్న భ్రమలు తొలగించాలె; ప్రభుత్వాలు చేతగానివని చెంచుకోకుండా వ్యవహరించాలె; కమ్యూనిస్టుల మిత్రుల మంత్రివర్గాలలో భాగస్వాములైన ఇతర పార్టీలవారు ఏమాత్రం సిగ్గున్నా, ఆత్మాభిమాన మున్నా, ప్రజాస్వామ్యంపై కించిత్ పాటి భక్తి విశ్వాసాలున్నా వెంటనే బయటకు నడవాలె. దేశవాసీస్థితులు దేశరక్షణంతరిని అనవరత జాగరూకతతో వ్యవహరించవలని హెచ్చరిస్తున్నాం.

—

ఒంగోలు వార్తలు

కొత్తసీసాలో పాతసారాయి!

కాలేజి కమిటి ఎన్నికల వ్యవహారం!

ఎట్టకేలకు, 17 ఏళ్ళ తర్వాత ఒంగోలు సి. ఎస్ ఆర్. శర్మ కళాశాలకు కొత్త పాలకవర్గం ఎన్నికలు జరిగాయన్నారు. అంతా పాతదింతకాయపచ్చడే; వాళ్ళ దార్శక ఎం. బి. ఎల్. నరసింహారావు తప్ప అంతా పాతవారే.

అయితే కాలేజి పాలకవర్గంలో ఉత్తర దక్షిణ ధృవాలుగావున్న రెండువర్గాల నాయకులు తమలో తాము పోటీపడ్డట్లయితే తమ పదవులకు మొదటికే మోసం ఎక్కడొస్తుందనే భావంతో వారు రాజీగా ఎన్నిక జరిపేసుకున్నట్లు, యీ ఎన్నికైన సభ్యులనుబట్టి తెలియగలదు. ఉదారమైన దాతలకు స్థానం కల్పించే వుద్దేశ్యం మా త్రం కన్పించడనేలేదు.

కాలేజీలో కొత్తగా జరగబోయే మార్పు లేమి వుండబోవనేది స్పష్టం. కాలేజి లెక్చరర్లకు మార్చినెలనుండి జీతాలులేవు. ఈ బకాయిలను పాలకవర్గంతీర్చే ప్రయత్నమన్నాహాలా కనపడ్డంలేదు గనుక మళ్ళీ సత్యాగ్రహమనేది వుండకుండా పోతుందా అనేప్రశ్న వుదయిస్తే వుంటుందనుకోండి.

ఇక ఏకగ్రీవంగా ఎన్నికోబడిన సభ్యుల వివరం: అధ్యక్షులు — డాక్టర్ గోపాలశాస్త్రి, కార్యదర్శి —డా॥ బి. రామవాదాచార్యులు, సభ్యులు—గాదె రాఘవరెడ్డి, సి. హనుమంతం, తాతా వీరరాఘవస్వామి (కన్నయ్య), నాయని నరసింహారావు, సి. సుబ్రహ్మణ్యశాస్త్రి, భరతశాస్త్రి డాక్టర్ ఎం. బి. ఎల్. నరసింహారావు. —బి. ఒం. పా.

★ ★ ★

ఒంగోలు సబ్ కలెక్టరు యం. వి. రాఘవేంద్రరావుగారి అధ్యక్షం క్రింద ఒంగోలు డివిజన్ వరదబాధితులకు 1356 ఇప్పాల బియ్యం, ఇళ్ళు కాలిపోయిన వారికి 15 లక్షల 33 వేల 155 రూపాయలు గ్రాంటున్నూ, 500 చీరలు 500 జతల ధోవతులు, 750 వర్షింగుగుడ్డలు పంపకం జరిగింది.

—

జనవాణి

ఇది తపాలాశాఖా? లేక దివాలాశాఖా?

9 తేది ఉదయగిరి మనియార్డరు 23 తేది చింతలదేవికి చేరింది!

ఇంతకుముందు నావూరి తపాలా ఆలస్యంగూర్చి మీ పత్రికలో ఎన్నోసార్లు ప్రచురించివున్నారు. పోస్టల్ సూపరింటెండెంటుగారికికూడా విన్నవించుకోవడం జరిగింది. అప్పట్లో ఏదో కొన్నాళ్ళు సుస్త్రయం నక్రమంగానేవచ్చి మళ్ళీ పాతఅలవాటే మొదలైంది.

ఉదాహరణలు కావాలంటారా? 58 మైళ్ళలోవున్న నెల్లూరులో 28-6-69 తేది పోస్టు చేయబడిన 'జమీన్‌రైతు' 4-7-69 తేది మాకు చేరింది. అట్లనే విజయవాడలో 30-6-69 తేది పోస్టయిన వారపత్రిక 4 తేదీ; 27-6-69 తేదిన నెల్లూరులో పోస్టయిన వారపత్రిక 4 తేది చేరింది. ఇట్లా ఎన్నయినా చెప్పుకుంటూ పోవచ్చు. (పూరకేవ్యాస్తే నమ్మరేమోనని, అందువెంట అయా పోస్టల్ ముద్రలున్న పత్రికలకేవర్లుకూడా పంపడం జరిగింది—సం.) ఇక విజయవాడనుండివచ్చే దిన పత్రికలు రెండురోజుల ఆలస్యం విధిగా జరుగుతూనేవుంటి.

ఇంకా యింతకంటే ఘోరం చూడండి: 9-6-69 తేది ఉదయగిరిలో ఉపాధ్యాయుల జీతాలు మనియార్డరుచేస్తే యిక్కడకు 23 తేది చేరాయి. అంటే 14 రోజులు పట్టిందన్నమాట! (ఎం. ఓ. నంబర్లు కావాలా? ఉదయగిరి ఎస్. ఓ ఎం. ఓ నంబరు 327, 343)

అపోలో-10 అంతరిక్షనౌకలో చంద్రుడిదగ్గరకువెళ్ళి 31 సార్లు ప్రదక్షిణంచేసి వచ్చినందుకు పట్టినకాలం ఆరు రోజులు మాత్రమే. అపోలో-11 రేపు 16 తేది సాయంత్రం బయలుదేరి నేరుగా చంద్రుడిమీదకు దిగి, కలయతిరిగి 24 తేది రాత్రికల్లా మళ్ళీ తిరిగి రాబోతున్నది. అష్టరాల్ 8 రోజులు!

ఈ దేశంలో ఒకేజిల్లాలో పక్కపక్కనే వున్న రెండు గ్రామాలమధ్య వొక మనియార్డర్ ప్రయాణానికి పట్టినకాలం 14 రోజులు! బాబా ఎంతసిగ్గు చాలిన దేశంలో వున్నాం మనం?

చింతలదేవి —పో. వెం. సు. రా.

[గతవారం సంచికలో తూ. ఎర్రబల్లినుండి వొక పాఠకుడు యీ చింతలదేవికి సంబంధించి బస్సుల దిగ్బంధనం గూర్చి వ్రాసిన వొక సుదీర్ఘమైనలేఖ ప్రచురితమైంది. ఆ బస్సుల దిగ్బంధనానికీ, యీ పోస్టల్ జాప్యానికీ సంబంధం లేకపోలేదనుకున్నా— ఇంత ఆలస్యం క్షంతవ్యంకానిది. పోస్టల్ సూపరింటెండెంట్ గారూ! తతక్షణ చర్యలేమైనా తీసుకోగలరా? —సం]

—

లోకవృత్తం
లోకసంచారి

● అమెరికా-సోవియట్ రష్యా దేశాల లోక'రక్షణ' కార్యక్రమాలు: పాకిస్థాన్-రుమేనియా రంగాలలో వాటి కలయికలు, పథకాలు
● జపాన్‌కూడా యీ క్రమంలో పడ్డది -మనం జాగ్రత్తగా వుండవలెను

మొన్న చివరకు అగ్రరాజ్యాలు రెండూ కలిసి 'రక్షించే' అవకాశం లేక పోలేదు. లోగడ ఈ నడిక్కలో మేమన్న మాట చదువరులకు జ్ఞప్తికి తెస్తూ, ఈ వార్తను గమనించవలసిందని కోరుతున్నాము.

కరాచీ - జూలై ఒకటి - యు. పి. ఐ. వృత్తాంతం: 'ఆసియాలో భవిష్యత్తులో తమపాత్ర లెట్టిదో పరస్పరం అర్థం చేసుకోవాలని రష్యా-అమెరికాలు అభిప్రాయపడినవి. ఇందులో ఒక సమాధానం రష్యాతో కుదుర్చుకోడానికి అమెరికా ప్రయత్నిస్తున్నది. పాకిస్థాన్ పర్యటనకై ప్రెసిడెంట్ నిగ్సన్ రావడానికి ప్రయత్నానికి ముఖ్యమున్నదని దౌత్య వ్యవహారాలెరిగిన వర్గాలవారు భావిస్తున్నారు. ఉభయులకు శ్రద్ధగల అంశాలను యాహ్యాఖాన్‌తో నిగ్సన్ చర్చిస్తారు. సోవియట్ యూనియన్ ప్రతిపాదించినట్లుగా ఆగ్నేయాసియా రాజ్యాలతో ఆర్థిక సంబంధాలను పెంచుకోవడమనే అంశాన్ని ఆ చర్చలలో తీసుకవస్తారు. ఇండియాతో తన పేచీ మొదట తీరవలెనని, ఎట్టి ప్రాంతీయ బందోబస్తు అయినా చైనాకు అది విరుద్ధం కారాదని పాకిస్థాన్ అభీష్టం. అందువలన రష్యా ప్రతిపాదనను పాకిస్థాన్ ఒక రాగాన ఒప్పుకోవడంలేదు.'

ఈ వృత్తాంతంలో సత్యం లేదని అధికార పూర్వకంగా అమెరికా వ్యకటించవచ్చును. కాని, అందులో అసహజమైన పరిణామం ఏమీలేదు. ఐతే నిగ్సన్-యాహ్యా చర్చల తరువాత, నిగ్సన్-కోసిగిన్ చర్చలు సాగవలసి వుంటుంది.

. . .

అంతకైనా రుమేనియాలో అమెరికా-రష్యా ముఖ్యాలు కలియదలచినది? ఎంత రహస్యంగా దాచినా కొన్ని విషయాలు వెల్లడికాగలవు. వెల్లడికాగానే కార్యక్రమంలో మార్పువస్తుంది. ఈ కలయిక విషయం అంతే జరిగిందని మనం ఊహాగానం చేస్తే, సత్యానికి చాల సమీపంగానే వుంటామనుకుంటాము.

రుమేనియా యుగొస్లావియావలె పూర్ణ స్వతంత్రంకాలేదు. వార్సాపాక్టులో ఇంకా వున్నది. ఈ దేశాన్ని చెకొస్లేవకను చేసినట్లు చేయడం ప్రయోజనకరం కాకపోవచ్చును. కావున ప్రాక్-పశ్చిమాలకు ఒక వంతెనగా దీనిని ఉపయోగించవచ్చునని రష్యన్లు భావించరి కాబోలు! లేక కొన్నాళ్ళపాటు మాత్రి ఏ హంసాకీవ తివాచ్లో ముందుగానే వెలికివచ్చి రుమేనియాను రష్యావరం చేసుకుంటారో? ఇంకట ఏమీ చెప్పలేము.

రష్యా-అమెరికాలను దగ్గరచేర్చడానికి, పాశ్చాత్యరాజ్యాలను - తూర్పుయూరప్ ఎర్రదేశీయులను మరింత సమీపం చేయడానికి రుమేనియా దివ్యంగా పాయపడగలదు. ఈ విధంగా రుమేనియాను వినియోగించుకోవడమే ఎర్రతి రాజ్యాలకన్నిటికీ, ముఖ్యంగా రష్యాకు, శ్రేయస్కరం.

నిజానికి రష్యా-అమెరికాలు యుద్ధాలు చేసి గెల్చుకోవలసినది ఏదీలేవు. లోకాన్ని

-తరువాత 7 వ పేజీలో



డాక్టరు డి. ఎల్. రావుగారు 'శ్రీ శాస్త్రి ఇండో-కెనడా ఫౌండేషన్' కార్యదర్శిగా నియుక్తులైన సందర్భం పురస్కరించుకొని వాకాడు సంస్థల తరఫున పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి గత వారంలో సన్మానించిన దృశ్యం. కుర్చీలో కూర్చున్నవారు డాక్టరు రావుగారి సతీమణి. ప్రఖ్యాత నవలా రచయిత్రి శ్రీమతి ద్వివేదుల విశాలాక్షి.

సరియైనదారిచూపించేనాథుడులేక మనరాజకీయాలు వక్రమార్గంపట్టాయి!

తెలంగాణా స్టేట్‌గానీ, మరే స్టేట్‌గానీ కొత్తగా ఇచ్చేదిలేదని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డువారు వ్యకటించారు. ఇటువంటి ప్రకటనచేయడం ఇది మొదటిసారి కాదు. తెలంగాణా స్టేట్ ప్రసక్తి లేదని చెప్పిన తర్వాతనే రెండుసార్లు తెలంగాణా స్టేట్ కోరే నాయకులతో కాంగ్రెస్ పెద్దలు సంప్రదింపులు జరిపినారు.

తెలంగాణా, విదర్భ, పాత మైసూరు, ఉత్తరప్రదేశ్‌లో ఒకభాగం వగైరాలు స్టేట్‌స్థాయిని పొందేదీలేదీ ఈ బోర్డువారి కోర్కెమీద ఎన్నటికీ ఆధారపడి వుండదు.

ప్రజా కావోద్రేకాలు, వరుసగా రాష్ట్రాలలో మనుగడలు, రాజకీయాలు-ఎన్నోమిళితమై ప్రత్యేక స్టేట్ కావాలనే ఆందోళన వస్తుంది. అటువంటి సమస్యలపై పెద్దలైనవారు ఖండితంగా ప్రకటించివేయడంవల్ల వచ్చిన ప్రయోజనం?

మా అభిప్రాయమేమంటే, క్రియలో చూపించండి వ్రతాపం, మాటలలోగాదు! బొంబాయిని గుజరాత్-మహారాష్ట్రాలుగా విభజించేదిలేదనిచెప్పి పీఠత్పద్యాలకు అవకాశం కల్పించి-కాల్చి, చివరకు విభజించారుగదా!

నాగాలాండ్ నిర్మాణం చేసిందెవరు? పంజాబును చీల్చిందెవరు?

ఆంధ్రరాష్ట్రం మా త్యాగం ఆహారం లేకుండా వచ్చిందా? వీరి క్రియాకలాపం యిట్లావుంటే వీరివట్టి గాంభీర్యాన్ని మెచ్చేదెవరు?

నిజంగా దేశాన్ని ఇంత చిన్నరాష్ట్రాలుగా విడదీయరాదనే సంకల్పం ప్రశంసనీయం. ఐతే ప్రత్యేక స్టేట్ కోరేవారి వెనక ఏమీ బలంలేదనీ రుజువుచేయండి. ఇంతకూ ప్రస్తుతం, చివరకు మిగిలిందేమిటి?

బ్రహ్మానందరెడ్డి మిగిలినారు. ఆయనకు విమోచనం దొరికింది. అది న్యాయం కూడాను. వ్యక్తిగతంగా ఆయనను దుయ్యబట్టి తెలంగాణా-రక్షణలవారు తెలంగాణా-స్టేట్‌వారూ తమ ఉద్యమాన్ని, ఆందోళనను నీరసపరుచుకున్నారు. ఆఖరులో ఈ దోషాన్ని తొలగదోసుకున్నారుగాని అప్పటికి అమితంగా ఆలస్యమైనది. పర్యవసానం: ముఖ్యమంత్రిని మిగిల్చారు. తెలంగాణా స్టేట్ లేదుపొమ్మన్నారు.

ఇక ముందుకు దారి? తెలంగాణాలో ఆంధ్రప్రదేశ్ కావనకు ఒలాన్ని సంపాదించి తెలంగాణా స్టేట్ ఆందోళనను సర్దాక్షిణ్యాగా అణచివేయడం ఒకదారి. స్టేట్ వారితో సంప్రదింపులు జరిపి రక్షణల అమలు జరిపే విధానాన్ని కొంతకాలం

వారం వారం
రచన: ఋషి

పరీక్షించేందుకు వారిచేత ఒప్పించి, వారి ఆందోళనను విరమింపజేయడం రెండవ దారి.

ఈ రెండు మార్గాలలో ఏదోఒకదానిని ముఖ్యమంత్రి ఎవరైనా అనుసరించవలసి వున్నది.

ఇంతకూ తెలంగాణా ప్రజాహృదయం ఎవరి అధీనమో వారిదేగెల్పు. దానిని తెలుసుకునేమార్గం? అన్వేషించండి.

ఈ సంక్షుభిత దేవోవల. రాష్ట్రవ్యవస్థ పారద్యంలో ఎట్టిమార్పులు జరిగినా, అన్నిపై అంతటికి లొంగిపోవే అనుకోండి.

తెలంగాణా ఉద్యమం ఇప్పుడు నాల్గవ దశలోకి వచ్చింది. మునుపటి మూడు దశలను ఈ శీర్షికలో వివరంగా చదువరులు తెలుసుకుని వున్నారు.

ఈ స్థితికైనా మించిందిలేదు- మన పెద్దలు, ప్రతినిధులు కలిసిన సమావేశంలో మన సమగ్ర రాష్ట్రభవితవ్యం నిర్ణయిస్తే బాగావుంటుంది. ఈ సూచనను మేమిదివరకే ఈ శీర్షికలో అందించినాము. అంతకంటె సరియైనమార్గం మాకిప్పటికీ తోచడంలేదు.

. . .

—తరువాత 5 వ పేజీలో

వేలము నోటీసు

నెల్లూరుజిల్లా, గూడూరు తాలూకా, గూడూరు గ్రామ కాపురస్తులు లేట్ శ్రీ. కె. రత్నంమొదలియార్ నుండి రావలసిన ఇన్‌కంటాక్సు బాకీ రూ. 85,037/- లు వసూలు నిమిత్తము సదరు రత్నంమొదలియార్ కుమారుడు శ్రీ రాధాకృష్ణమొదలియార్ స్వాధీనానుభవములో నున్న యీ దిగువ చూపబడిన స్థిరాస్తిని ఇన్‌కంటాక్సు ఇన్‌స్పెక్టరు, టాక్సురికవరీ స్క్వాడు, నెల్లూరువారిచేత 14-7-1969 తేది పగలు 11-30 గంటలకు గూడూరులో తాలూకాఫీసువద్ద బహిరంగముగా యీలము వేయబడును.

స్థిరాస్తి వివరములు:-

నెల్లూరుజిల్లా, గూడూరు తాలూకా, గూడూరు మునిసిపాలిటీలో నున్న యిండ్లు.

(1) నరసింగరావ్‌పేట వార్డు నెం. 2 రు, యింటి నెం. 165 రు, అసెస్‌మెంటు నెం. 604 రు అర్థ సంవత్సరము పన్ను రూ. 85—68 లు గల మిద్దెయిల్లు - హద్దులు:- [తూ] రాజవీధి [ద] సందు [ప] నెల్లిక కనకమ్మ పూరియిల్లు - వుత్తరం [ఉ] రాజవీధి.

(2) ముత్యాలపేటలోని వార్డు నెం. 13 రు, యింటి నెం. 181 రు, అసెస్మెంటు నెం. 4948 రు అర్థ సంవత్సరము పన్ను రు. 27—12 లు గల మిద్దెయిల్లు హద్దులు:- [తూ] గాజుల లక్ష్మమ్మ యిల్లు [ప] సందు [ఉ] టి. పరశురామయ్య యిల్లు [ద] జనమేజయ మొదలియార్ యిల్లు. పూర్తివివరములు వేలము ఆఫీసరునుండి పొందవచ్చును.

(సం.) పి. యస్. మూర్తి,
టాక్సు రికవరి ఆఫీసరు – విజయవాడ.

ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటు
వేలము నోటీసు

నెల్లూరుజిల్లా, గూడూరు తాలూకా, గూడూరు గ్రామ కాపురస్తులు శ్రీ రావుల వల్లయ్యగారినుండి వసూలుకావలసిన యిన్‌కంటాక్సు 2987/- రూపాయలు వసూలు నిమిత్తం సదరు రావుల వల్లయ్యగారి గారి ఈ క్రింది స్థిరాస్తిని ఇన్‌కంటాక్సు ఇన్‌స్పెక్టరు, టాక్సు రికవరి స్క్వాడ్, నెల్లూరు శ్రీ టి. సత్యనారాయణమూర్తిగారిచే గూడూరు తాలూకాఫీసులో 16-7-69 మధ్యాహ్నం 12-00 గంటలకు బహిరంగముగా వేలంవేయబడును.

స్థిరాస్తి వివరము:-

నెల్లూరుజిల్లా గూడూరు తాలూకా గూడూరు మునిసిపాలిటీకి చేరిన వార్డు నెం. 9, ఇంటి నెం. 184 మరియు 185 ఒకటి మిద్దె మరియొకటి పెంకుటిల్లు అర్ధ సం॥ పన్ను రూ. 27-97, 19-97 మునిసిపల్ అసెస్‌మెంటు నె. 3266 మరియు 3267 ర్లు హద్దులు:- [తూ] రావుల పెంటయ్య యిల్లు మరియు కాళిదాగా [ప] వలటాలమ్మ వీధి [ఉ] సందు [ద] సందు పడమర గూడూరులోని భూములు:

పట్టా నెం.	సర్వే నెం.	విస్తీర్ణం	శిస్తు	తరగతి
112	146	0-91	5-87	నంజ
672	301	1-87*	17-75	,,

మొత్తం విస్తీర్ణం య 2-78 లు లేక 1-12 హెక్టార్లు.
*2-49 ఎకరములలో 1-87 ఎకరము మాత్రం.

వేలంనందు పాల్గొనదలచినవారు పూర్తివివరములను ఇన్‌కంటాక్సు ఇన్‌స్పెక్టరు, టాక్సు రికవరీస్క్వాడ్, నెల్లూరువారినుండి పొందవచ్చును

(సం,) పి. ఎస్. మూర్తి,
టాక్సు రికవరి ఆఫీసరు – విజయవాడ.

WANTED A TYPIST

Wanted a higher passed Typist. Age below 30 years. Pay Rs. 125/- per month. Please apply to:—

ADVT. Box No. 175
The Zamin Ryot,
NELLORE.

R. K. HIGH SCHOOL
CHAKALAKONDA
NELLORE DT.
WANTED

One fully qualified Headmaster,
One Mathematics assistant.
One grade II Hindi Pandit.
Apply to the correspondent immediately

వాణీ ట్యుటోరియల్ కాలేజి – కావలి

(స్థాపితం :: 1963.)
ప్రిన్సిపాల్ : ఆర్. సుందరరావు, బి.ఎ.
(మెట్రిక్, X క్లాసు, ఎస్ ఎస్. ఎల్. సి, పి. యు. సి.)
1968 మార్చి మెట్రిక్ 76%
1968 సెప్టెంబరు మెట్రిక్ 100%
1968 అక్టోబరు ఎస్ ఎస్ ఎల్ సి 100%
1968 ఇంగ్లీషు మీడియం మెట్రిక్ 100%

రోజూ 8 గంటలు క్లాసులు – అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, రాత్రులందు, శ్రద్ధగా చదివించుట, ప్రతి విద్యార్థిపట్ల వ్యక్తిగత శ్రద్ధ, చక్కని క్రమశిక్షణ, హాస్టలు, లేబరేటరీ మా ప్రత్యేకతలు.

9–6–69 నుండి క్లాసులు పునఃప్రారంభించబడినవి.

పరా:- 3, 4 ఫారములు చదివినవారిని ఒక్కసంవత్సరములో ను, అంతకు తక్కువ చదివినవారిని రెండు సంవత్సరములలో మెట్రిక్ ప్యాస్ చేయించగలము.

మాగాణిభూమి అమ్మబడును

సిద్దీపురం ప్రక్కన పడమటిపాళెం పిరియాలో నా తాలూకు 6 యకరముల మాగాణిభూమి అమ్మబడును ఒకే చోట వున్నది. పారుదలకు – రాకపోకలకు సౌకర్యములు గలవు

ఎస్. అన్నపూర్ణాదేవి,
జమీన్‌రైతు బిల్డింగ్సు—నెల్లూరు

కనిగిరి ము॥ మే॥ కోర్టులో
Sc. No. 320 of 1968.
నల్లమల అనంతయ్య —వాది.
తేలనాకుల వెంకటస్వామి వగైరాలు ... —ప్రతివాదులు.
(1) తేలనాకుల వెంకటస్వామి (2) అ. పెదవెంకటసుబ్బయ్య (3) అ. చినవెంకటసుబ్బయ్య అనేవారలకు - భకావరం.
ఈ నెంబరున వాది మీమీద దావాచేసినందున నోటీసు నిమిత్తము 19–7–1969 తేదీకి వాయిదా వేసియున్నారు. కనుక సదరు తేదిన పగలు 10 గంటలకు మీరే మైనా ఆక్షేపణలున్న తెలుపుకోవలెను. లేనిచో ఆరోజున మిమ్ములను యక్సపార్టి చేయబడును.
—వి. పురుషోత్తంరావు—వాదిప్లీడరు.

చెరకు – బెల్లంధరలు : చిత్తూరు రైతు హృదయావేదన

నెల్లూరు రైతాంగమూ దెబ్బతిన్నది

ఆర్థికంగా రైతుచితికిపోతే దేశమూ దుస్థితిపాలుకాకతప్పదు

జులై 5 తేది 'హిందూ' పత్రికలో చిత్తూరుజిల్లా పలకూరు గ్రామవాసి శ్రీ పి. సుబ్బారెడ్డి ఒక సంపాదకలేఖ వ్రాశారు. ప్రతిరైతూ చదువతగింది, ప్రభుత్వం సిగ్గుపడతగింది ఈ లేఖ. ఇక ఆ లేఖ సారాంశం చదవండి—

"నాన్ గెజిటెడ్ వుద్యోగుల జీతాలు ఇప్పుడుండేదానిలో నాల్గో వంతు తగ్గించబడితే ఏమిజరుగుతుందో వూహించడం కష్టమేమీకాదు. ఈ తగ్గింపుకు వ్యతిరేకంగా ప్రతిరోజు సమ్మెలు, వూరేగింపులు, మీటింగులు, హింసాత్మకమైన ప్రదర్శనాలు జరుగుతాయి. ప్రజలనుండి, పత్రికలనుండి ఎంతో సానుభూతినికూడా సంపాదించిపారేస్తారు.

"కాని చెరకు సాగుచేసి బెల్లం వుత్పత్తి చేసే వేలాది చిత్తూరు తాలూకాలోని రైతు కుటుంబాలు– వెయ్యిరూపాయలుండిన పుండి బెల్లం రూ 300 లకు ఒక్కసారి పడిపోయి దిక్కుతోచని దీనస్థితిలో వుంటే ఏమిజరిగింది? మాటవరుసకైనా సానుభూతి ప్రకటించేవాడులేడు! రైతు కుటుంబాల ఆర్థిక పరిస్థితిపై ఈ ధర తగ్గింపు ఫలితాలు ఎంత దారుణంగావుండేది; దీని విషపరిణామాలను గూర్చి మాటలలో చెప్పలేము. చిత్తూరులోని బెల్లం వ్యాపారస్తులు చెరకు రైతులకు అప్పులనవ్వలిద్దారు; రాబోయే ఫలితంలో చెల్లుపెట్టుకోవచ్చునని అనుకున్నారు. కాని ఇప్పుడు రైతుకొచ్చిన అదాయాన్ని చూస్తే, తెచ్చుకున్న అప్పులో కొద్దిభాగంకూడా తీర్చెట్టులేదు!

"బెల్లం ధర పాతాళానికి పోవడమే కాదు, తాలూకాలో తీవ్రమైన దుర్భిక్షం ఏర్పడి, వ్యవసాయ కార్యకలాపాలు స్తంభించిపోయాయి; రైతులు చెరకును వదలి ఇంకో పైరు పెట్టుకుందామన్నా వీలులేకుండాపోయింది. ఈ తాలూకాలో వున్న ఒకేఒక చక్కెర ఫ్యాక్టరీ రైతులు పండించిన చెరకునంతా తీసుకోలేదు; దాని క్రషింగ్ శక్తి పరిమితము; అది ఒక్కసారి పెంచడానికి వీలుపడేదికాదు. పోనీ చెరకు క్రషింగ్ కాల వ్యవధిని పెంచుదామా అంటే, దుర్భిక్షంవల్ల చెరకులో రసం తక్కువ; ఈ పరిస్థితిలో వ్యవధిని పెంచితే ఫ్యాక్టరీ నష్టానికి గురికావలసి వుంటుంది.

"చెరకుధర బెల్లంధర మధ్య; ధరల పతకంమధ్య పైర్ల పతకంమధ్య వ్యవసాయశాఖ సమన్వయాన్ని సన్నిహిత సంబంధాన్ని మన వ్యవసాయశాఖ సాధించగలిగివుంటే, ఈ తాలూకా రైతాంగానికి ఈ దుస్థితి సంప్రాప్తించి వుండేది కాదు"

–ఇదీ ఆ చిత్తూరు తాలూకా రైతులేఖ. ఈ లేఖ వెనుక ఎంత హృదయావేదన దాగివుందో, ఎన్ని కుటుంబాల కంటినీరు తొణికిసలాడుతుందో చెప్పలేము. ఇది ఒక చిత్తూరు రైతువేదనకాదు, ఒక్క చెరకు–బెల్లం ధరల దీనగాథకాదు; మనదేశంలోని యావత్ రైతాంగపు, అన్నిపంటల ధరల వాలిగాధే ఇది.

రైతుస్థితి ఎంత అనాదరమో, ధరల స్థితి అంత అయోమయమనే చెప్పాలి. ఎప్పుడు ఏ పంటకు ధర పెరుగుతుందో, ఎప్పుడు ఏ పంటధర పతనమవుతుందో చెప్పగలిగేవాడు మనదేశంలో లేడు. చిత్తూరు రైతు చెప్పినట్లు పంటకు ధరకు స్పష్టమైన సన్నిహిత సంబంధంవుంటే రైతు చితికిపోవడమంటూ వుండదు. పేరుశెనగ ఒక సంవత్సరం పుట్టి వెయ్యి రూపాయలనరకు పోయింది; అంత ధరపెట్టి ఖర్చనంతా మరు సంవత్సరం వేస్తే పుట్టి రూ 300 లకు అడిగినవాడులేడు. రెండేళ్ల పరిస్థితి అధ్వాన్నంగానే వుండినది. ఈ సంవత్సరం మళ్లీ పెరిగిపోతున్నది. మిరపకాయలు ఒక సంవత్సరం వీశ పదిపన్నెండు రూపాయలకు పెరిగింది; మరు సంవత్సరం ఒక్క రూపాయకు యిస్తామన్నా తీసుకున్నవాడులేడు. రైతువుత్పత్తి చేసే ప్రతివస్తువు ధర ఈ విధంగానే అస్థిరంగా, అసమగ్రంగావుండి రైతును నాశనం చేసేస్తున్నది. ఒక సంవత్సరంలోనే ఎంతో వ్యత్యాసంగా వుంటున్నది. రైతుస్థితి మరీ గాలిలోని దీపమైపోయింది. ప్రాణాధారమైన వ్యవసాయ వుత్పత్తుల విషయంలోనే ప్రభుత్వం ఒక స్థిరమైన అభ్యుదయకరమైన, అధునాతనమైన విధానాన్ని అనుసరించలేక పోతున్నదంటే; రెండు దశాబ్దాల స్వతంత్రపాలనలోకూడా ఆ అలందర పరిస్థితులు అట్లనే కొనసాగుతున్నవంటే కాంగ్రెస్‌ను, కాంగ్రెస్ నాయకులను తిట్టక తప్పదు; వారిని శపించక తప్పదు

ఇంతవరకూ చెప్పవచ్చింది చెరకు, బెల్లంనంగతి. చెరకు సాగులో, బెల్లం వుత్పత్తిలో చిత్తూరుజిల్లా పాతదైనా; నెల్లూరు జిల్లా ఇప్పుడిప్పుడే ఆ రంగంలో అడుగు పెడుతున్నది. అ దురవస్థే చిత్తూరు రైతులేఖ నెల్లూరు వారిని ఆకర్షిస్తున్నది. ప్రారంభంలోనే చెరకు విషయంలోను, బెల్లం విషయంలోను నెల్లూరుజిల్లా రైతుకు పెద్ద దెబ్బతగిలింది. గత సంవత్సరం– –అంటే 1968 లో - బెల్లం ఒకబుట్ట (8 మణుగులు) అరవైరూపాయలమ్మింది. ఆ దామాషాన అప్పులు పోను ఎకరాకు నాలుగైదు వేలరూపాయలు కూడా లాభం పొందిన రైతులున్నారు. ఆ ఆకర్షణతో గత సంవత్సరం చెరకుసాగుచేసి, ఈ సంవత్సరం బెల్లం తయారు చేయించిన వారికి నెత్తికి చేతులొచ్చాయి లాభాల నంగతి దేముడెరుగు; పిడో ఒక ధరకు అసలు వస్తువు అమ్ముడు పోక బాధలు పడుతున్న రైతులు ఎందరో కనబడుతున్నారు. ఈ సంవత్సరం ఇరవై రూపాయలకు కూడా అడిగేవాడులేడట. ఎక్కడ అరవైరూపాయలు, ఎక్కడ ఇరవైరూపాయలో చూడండి! తయారుచేసిన బెల్లం వెల బుద్బుకోలేక యాతన పడుతున్నారు. బెల్లం కాలంజరిగితేరంగు పోతుంది; గుణం తగ్గుతుంది; ధర మరీ పడిపోతుంది. రైతులను ఈ నష్టం నుండి కాపాడుటకు ప్రభుత్వం ఏ చర్యలూ తీసుకున్నట్లులేదు. ఈ పరిస్థితి ఈ సంవత్సరం కొత్తకాదు; అప్పుడప్పుడూ బెల్లం రైతు ఈ కష్టనష్టాలకు గురియవుతూనే వున్నారు. ప్రభుత్వం ఈ హెచ్చుతగ్గులు, ఈ ఒడిదుడుకులకు కారణాలేమిటో పరిశీలించి, తన్నివారణకు చర్యలు గైకొనుటకు ప్రయత్నించడమే లేదు.

ఇక చెరకును చక్కెర ఫ్యాక్టరీకి తోలాలనుకున్నవారుకూడా ఆశాభంగం పొందారు; రొఖ్ఖ చెల్లించిన రేవడులైనారు; విపరీతమైన నష్టానికి గురియైనారు. నెల్లూరు జిల్లాలో చక్కెర ఫ్యాక్టరీలేదు; మొదటి ఖండసారి ఫ్యాక్టరీ ఈ సంవత్సరం పనిచేసిందికాని; కొత్తది కావడంవల్లనూ, అనుభవం లేనందువల్లను వంక్రృప్తికరంగా నడవలేదు. చెరకు వుత్పత్తిదారులు నష్టపడ్డారు, అయోమయపడ్డారు; ఫ్యాక్టరీ యజమాని క్షమాపణలనేగాక నష్టాన్ని కూడా భరించవలసివచ్చినట్లుంది. ఆఫ్యాక్టరీలోని లోపాలను సరిచేసి, పూర్తి కెపాసిటీవ పనిచేసేట్టు చేయగలమని శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిగారు చెప్పారు. 1970 సీజనుకు మరో ఖండసారి ఫ్యాక్టరీ కూడా వుత్పత్తి ప్రారంభిస్తుంది అది శ్రీ అల్లూరు రామరెడ్డిగారిది; బుచ్చి సమీపంలో నెలకొల్పబడుతున్నది అందువల్ల ప్రస్తుతం జిల్లాలోవున్న చెరకు పంట ఈ రెండు ఫ్యాక్టరీలకు సరిపోవచ్చు; లేకుంటే తక్కువపడినా పడవచ్చు. ఈ సంవత్సరం ఫ్యాక్టరీ యజమానులను చెరకు వుత్పత్తిదారులు బతిమాలవలసి వచ్చింది, ప్రాధేయపడవలసివచ్చింది; వచ్చే సంవత్సరం ఆలోచనీయస్థితి వుండకపోవచ్చు. ఫ్యాక్టరీ వారుకూడా చెరకుకోసం ఎదురుచూడవలసిరావచ్చు.

చెరకుకు సంబంధించి మరో సమస్య ధర. గత సంవత్సరం టన్నుకు వంద రూపాయలివ్వమని ప్రభుత్వం చక్కెర ఫ్యాక్టరీల వారిని బతిమాలింది. కొన్ని ఫ్యాక్టరీలవారిద్వారా; కొందరు ఇవ్వలేదు. టన్ను 50 రూపాయలకు కూడా తెగనమ్ముకున్నవారు లేకపోలేదు. ఈ పరిస్థితి వుండకూడదని మా అభిప్రాయం. భారత చెరకు అభివృద్ధి మండలి మొన్న బెంగుళూరులో సమావేశమై, ఇకపై టన్ను కనీసధర రూ 100 లుగా వుండాలని సిఫారసు చేసింది. ప్రభుత్వం ఈ సిఫారసును ఆమోదించగలదని ఆశించవచ్చు. ఆమోదించడమేకాదు, ఖచ్చితంగా అమలు జరపడం కూడా అవసరం.

ప్రభుత్వ విధానం ఎప్పుడూ ఏ ఒక్కరికీ మితిమీరిన లాభాలను చేకూర్చేదిగాను; విపరీత నష్టాలను కల్గించేదిగాను వుండకూడదు ప్రతి వ్యవసాయ వుత్పత్తికి కనీసధర గ్యారంటీ చేయగలిగి

—తరువాత 7 వ పేజీలో



1970 లో ఒక బ్రిటిష్ కంపెనీ (హోవార్డ్ రోటవేటర్ కంపెనీ) వారు విడుదలచేయనున్న ఆధునిక వ్యవసాయ యంత్రాల్లో- విత్తనాలపెట్టె (సీడ్‌బాక్సు), 3- గొర్రు డ్రిల్‌తో కల్పిన యీ 80–అంగుళాల రోటా డ్రిల్ ఒకటి. ఇదే విత్తనాల చల్లకంటేసి మట్టిలో కల్పివేస్తుంది. 'రిజ్ డ్రిల్లింగు'కు కూడా వుపయోగపడుతుంది.

రైతులోకం

ALLWYN REFRIGERATORS

King Frige	Queen Frige	Snow Frige	Mini Frige
9 C.Ft.	7 C. Ft.	5 C. Ft.	3.5 C.Ft.

Readily available

PAY 25% cost and have the Refrigerator and the balance in easy instalments. For terms. Contact:

SUBODH AGENCIES
(Phone: 449)
6 A. C. Buildings,
TRUNK ROAD – NELLORE

Authorised dealers for Allwyn Refrigerators with servicing facilities for the districts of
NELLORE, CUDDAPAH, KURNOOL & TIRUPATHI TOWN.

కూనిరాగాలు



లోకలిస్ట్

★ గాంధీగారిమీద—ఆరుద్ర రచన, ఘంటసాల సంగీతంతో తోలుబొమ్మలాట—'మూడ్'కోసం నెల్లూరురాక ★★ కందుకూరు కవితకు సుందరమైన చిత్రాక్షర రూపం—జనార్దనాష్టకాలకు రమ్యాకృతిగా శ్రీ వి. ఎ. కె. రంగారావు 'జమీందారు ప్రతి' తయారింపు

ఆరుద్ర, ఘంటసాలగారలు మొన్న సోమవారం రాత్రికిరాత్రి నెల్లూరు వచ్చి పోయారు. ఎందుకు?

వెనక పెద్దకథే వుంది. ఇది గాంధీ శతజయంత్యుత్సవ సంవత్సరమనే విషయం మరిచిపోయారనుకోలేదు. ఎవరికైనా వ్యక్తిగా గాంధీ శతజయంత్యుత్సవ సంవత్సరమంటే—గాంధీగారు యీ గడ్డమీద పుట్టి వందేళ్లా, లేక గాంధీ చచ్చి వందేళ్లా అనే అనుమానం కల్గుతుంటుందనుకోండి. చచ్చి స్వర్గానవున్న గాంధీగార్ని మనత వహించిన మన నాయకమన్యులు మన ప్రత్యేకంలో క్షణక్షణాన హత్య చేస్తూ ఆయన ఆశయాలకు తిలోదకాలిస్తున్నా ఆయన పేరుమీదుగా పెద్ద హడావిడి మాత్రం చేస్తున్నది మన ప్రభుత్వం, ఇది శతజయంత్యుత్సవం గనుక యింకాస్త పెద్ద హడావుడే చేస్తున్నది.

మన ప్రభుత్వం ఈ గాంధీ శతజయంత్యుత్సవ సంవత్సర సందర్భంగా గాంధీగారిపై వొక 'తోలుబొమ్మలాట'ను సిద్ధం చేయించి మొదట ఢిల్లీ పెద్దలకు చూపించాలనుకున్నది. ఆరుద్రగారి రచన ఘంటసాలగారి సంగీతం, మద్రాసు, సెంట్రల్ లెదర్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్‌వారి ఆధ్వర్యంలో తయారుచేయించిన మాధ్యమ తోలుబొమ్మల—వీటితో గాంధీ జీవితానికి సంబంధించిన వొక మాధ్యమ 'తోలుబొమ్మలాట'ను నిర్మించి ప్రదర్శించ సమకట్టింది. సంకల్పం బాగున్నది, అందుకు తగువైన వ్యక్తులను, నేతలను ఎన్నికచేయడమూ బాగున్నది.

ఇక 'గాంధీ తోలుబొమ్మలాట' తయారు కావడమే తరువాయి. బహుశా ఇంకొక నెలారెండ్నెల్లల్లో ఆరుద్రగారు యీ గాంధీ తోలుబొమ్మలాటకు కావల్సిన సాహిత్యం సమకూర్చడమూ, ఘంటసాలవారు అందుకనువైన సంగీతం కూర్చడమూ, లెదర్ ఇన్‌స్టిట్యూట్‌లో తోలుబొమ్మల కళాకృతులకు సంబంధించిన ప్రత్యేక సాంకేతిక పరిశోధకుడుగా వుంటున్న తెలుగువాడు శ్రీ ఎం. వి. రమణమూర్తి తోలుబొమ్మలు తయారు చేయడం జరిగిపోవచ్చు. ఇక ప్రదర్శనకు ప్రత్యేకమైన జట్టుతో పని లేకుండా సంగీత-సాహిత్యాదులను టేప్ రికార్డు చేయించే ఆలోచనలో వున్నట్లున్నారు. ఏమైతేనేం మనవైపున ఎదుగూ బొదుగూ లేకుండా కేవలం బానవద కళా ప్రక్రియగా కొనవూపిరితో మిగిలివున్న యీ 'తోలుబొమ్మలాట'కు గాంధీ శతజయంత్యుత్సవాల పేరనైనా వొక 'మాడర్నటచ్' ఏర్పడబోతున్నదన్నమాట.

అయితే యింతకూ వీళ్లు నెల్లూరెందుకు వచ్చిపోయినట్లు— అనేకదూ అసలు విషయం. ఆత్మకూరుతాలూకా డి. సి. పల్లెలో శ్రీ కుమారరాజారావు అనే తోలుబొమ్మలాట నిపుణుడి జట్టు వొకటున్నది. హ్యాండీక్రాఫ్ట్సు బోర్డువారినుండి కొంత సహాయం కూడా వుంటున్నది. నాలుగేళ్ల క్రితం మద్రాసు అడయార్ సెంట్రల్ లెదర్ ఇన్‌స్టిట్యూట్‌నుండి శ్రీ ఎం. వి. రమణమూర్తి వచ్చి యీ జిల్లావార్ని సందర్శించి, ఆసక్తి దొరికితే వీరికి శిక్షణ యిప్పించే పతక మొకటి తయారు చేసి వెళ్ళారు కానీ యీ నాటి వరకూ యీ డి. సి. పల్లెవారికి తోలుబొమ్మల తయారీకోకానీ పోతే ఆతోలుబొమ్మలాట ప్రదర్శనాదుల్లో కానీ వారు తలపెట్టిన ఆధునిక శిక్షణ ఉద్యోగం యేర్పడలేదు ఏమైతేనేం, ఆంధ్రలో అడపాదడపా కన్పడ తోలుబొమ్మలాటలాటే జట్టుగా మాత్రం యిది ఏర్పడిన్నది గనుక—తమ 'గాంధీ తోలుబొమ్మలాట'ను సిద్ధం చేసేముందు, వొక్కసారి ఆ మూడ్‌లో కొచ్చేందుకు, ఆ బాణీలో వుండే కీలకాలను పరిశీలించి వెళ్ళేందుకు—నెల్లూర్లో ప్రత్యేకంగా మొన్న సోమవారం రాత్రి పబ్లిక్ రిలేషన్స్‌వారి కార్యాలయావరణంలో యీ డి. సి. పల్లెవారి తోలుబొమ్మలాట ప్రదర్శన యేర్పాటైంది, దీన్ని చూడివెళ్లేందుకే ఆరుద్ర, ఘంటసాలగారలు వచ్చివెళ్ళారు.

ఆ మధ్య లయన్స్ క్లబ్బువారు వీరి తోలుబొమ్మలాట ప్రదర్శన యేర్పాటు చేశారు కానీ, అసిరిలైటుడుసింహాలు చేసిన రావణు బొత్తిగా వినపట్టేదు మరి. ఈసారి అట్లా కాదు—బాగా వినపడ్డది, కనపడ్డది. మధ్యలో వర్షం వచ్చినా, ఆ వచ్చిన కొద్దిమంది వోపిగ్గా చూడడం జరిగింది, ఆనందించడమూ జరిగింది. 1½ గంటసేపు జరిగిన ఆ ప్రదర్శనంపేరు 'లంకాదహనం'.

నాగరికత బలిసి మనం యీ కళాబాణీలను పూర్తిగా దూరమైపోయి నిర్లక్ష్యం చేశాంకానీ, యింకా మన పల్లెయులమధ్య కొనవూపిరితో చలామణిలో మిగిలివుంది. రచన, సంగీతం, ఛందస్సు వగైరాలు పకడ్బందీగా వున్నాయి—మధ్య మధ్యన కొంత మోటుగావున్నా.

రావణాసురుడు 'అగివుల్ల సుందరి'అని సంబోధన చేస్తాడొకచోట; కాలాకొమ్ములు, నలాగోళ్ళు – యిట్లా కొన్ని విశ్వమైన సమాసాలు వినబడ్డాయి, కొన్ని మధురమైనకందపద్యాలాకారనపడ్డాయి అయితే నేటి నాగరికులైన పట్టణ ప్రజలను ఆకర్షించేరీతిలో లేకపోవచ్చుగానీ ప్రదర్శన సంప్రదాయ సిద్ధంగా బాగున్నది.

ఒక్క విషయం— తోలుబొమ్మలాటల్లో కనపడే 'వంత' నేటి నాగరిక ప్రేక్షకుడికి రుచించకపోవచ్చును. పద్యంలో 'వంత', వచనంలో 'వంత', పాటలో 'వంత', కేవల కాలక్షేపన 'వంత'. యీ వంతలు కాస్త తగ్గింది కథాగమనం కాస్తవేగంగా సాగే విధాయకముంటే బాగుంటుంది.

ఏమైనా ఆరుద్ర-ఘంటసాలగారలు తయారు చేస్తున్న 'గాంధీ తోలుబొమ్మలాట'లో ఆ ప్రాచీన సంప్రదాయాలను పోనివ్వకుండానే అనేక ఆధునిక ధోరణులు మనం చూడగలమేమో. మద్రాసు తెలుగు భాషా సమితి సుబ్బరాయన్‌గారు యీ ప్రదర్శనను మొత్తం టేప్‌రికార్డు చేసుక వెళ్లారు. మన పబ్లిక్ రిలేషన్స్‌వారు వీరి ప్రదర్శనల్నన్నిటీ టేప్‌రికార్డుచేసి భద్రపరచకూడదా? వాటివిలువ వాటికుండదా?

• • •

ఇక రెండో విషయం— ఇన్నాళ్ళకు కందుకూరు శిల్పాలకు గ్రంథరూప మేర్పడింది. కందుకూరు కవి రుద్రకవి యిన్నాళ్ళకు వెలుగులోకి వచ్చాడు. కందుకూరు వారు ప్రత్యేకంగా గర్వించదగిన విషయం.

కందుకూరు జనార్దనస్వామిమీద తేట తెలుగు మాటల్లో చెప్పిన అష్టకం మన దేశానికి శృంగార రచనల్లో శిఖరప్రాయమైనది, అతి సుకారంగా, అల్లా తేలియాడ్తూ బంగారు తీగలా సాగిపోయేరచన. 'తేనెకు సైతం తీయదనం నేర్పే యీ తెలుగుకవిత'– అన్నారు ఆరుద్ర తన 'సమగ్రాంధ్ర సాహిత్యం'లో.

ఐతే యీ కందుకూరు రుద్రకవిగారి జనార్దనాష్టకంలో యింతవరకు దొరికినది పదివద్యాలు మాత్రమే. ఏమైతేనేం ఈ పది పద్యాల్లో గుప్తమైవున్న తియ్యనైన కవిత్వానికి వొక 'రమ్యమైన భవన' మేర్పరచారు వి. ఎ. కె. రంగారావుగారు తెలుగు పుస్తకాలను అందంగా అచ్చువేయించడమనే ఆరవై ఐదో కళకో రికార్డులేక్ సృష్టించారు శ్రీ వి. ఎ. కె. రంగారావు. దాదాపు అందటను అర్థ పేజీలో అందగా కందుకూరు జనార్దనస్వామి దేవాలయ శిల్పాలను ముద్రించారు. ఇంకో అరఠటను అర్థపేజీలో రుద్రకవిగారి రసమయ భావాలకు బాపు గీసిన అందమైన బొమ్మలను రంగుల్లో ముద్రించారు. నరే అష్టకాలకుగూర్చి సర్వసమగ్రంగా విపులమైన పీఠికను ప్రసాదించారు శ్రీ ఆరుద్ర. ఈ పాకెట్ పుస్తకాలయుగంలో తెలుగు పుస్తకాన్ని యింత వైభవో పేతంగా అచ్చువేయించడమనేది అపురూపమైన విషయమే. 'జనతా' ప్రతుల ముద్రణ యుగంలో 'జమీందారు' ప్రతినే తయారించారు వి. ఎ. కె. రంగారావుగారు; లేదా 'సాదా' ప్రతికి బదులు 'రాజా' ప్రతి అనే అందాం. టైటిల్ పేజీమాత్రం యింకా ముద్రణ కావల్సివున్నా కనులవిందుగా అచ్చు అయినంత వరకూ చూచేభాగ్యం మొన్న యీ విలేఖరికి లభ్యమైంది.

కందుకూరు వారెవరైనా లేదా కందుకూరు కాలేజివారైనా వీన్ని ఆవిష్కరించి ఈ పుస్తకావిష్కరణను ఏర్పాటు చేయించడం సముచితంగా వుండదా?

వారం.....వారం

(3 వ పేజీ తరువాయి)

తెలంగాణా వంటి రభసలు ఎందుకు వస్తున్నవి? నేతృత్వ దారి చూపించే నాయకుడు లేక! మన రాజకీయాలు వక్ర మార్గాన్ని పట్టి చాలకాలమైనది. కాని, దానిని సవరించక, దానికి దూరంగావెళ్ళి దీక్షులైనవారు కొందరు తపశ్చర్య చేస్తున్నారు. అట్టివారిలో జయప్రకాశ్ ఒకరు.

ఈయన అసలెటువంటివాడు? "దేశచరితము తేజరిల్లగ, దేశగర్వము దీప్తిజెందగ, దేశమరసిన ధీరపురుషులలో" అగ్రశ్రేణికి చెందినవాడు.

ఇంతటివైనా ఇటువంటివారు రాజకీయాలలోకి ప్రత్యక్షంగా ప్రవేశించకపోతే కల్మలమైన రాజకీయాలనుండి మనకు ముక్తిలభించదు.

ఐతే ఈయనకు 'పోటీ' అంటే భయం. ఎందుకో? అందరూ కోరితే, సర్వసమ్మతి అనే సర్వోదయసరళి అమలుజరిగితే దేనికైనా వస్తానంటాడు. మామూలు పరిస్థితులలో అది బాగానేవుంది. దేశాన్ని ఎదుర్కొన్న అసాధారణమైన పరిస్థితులలో పోటీకి జంకి ఆయన వెనుదీయరాదు. కాంగ్రెస్‌పార్టీ బానన్నా కాదన్నా, ప్రతిపక్షాలు అభిమానించి ఆయనను ప్రెసిడెంటుగిరికి పోటీలో అభ్యర్థిగా నిల్చితే, ఆయన సమ్మతించవలెనని మా అభిప్రాయం.

కాని ఆయన ఏం చేస్తాడో ఎవరూ చెప్పలేరు. దేశంలోని పరిస్థితులు ఎంతగా దిగజారినవంటే, ఎంత మాన్యుడైతే అంత బాధతో అవలీల— రాజకీయాల అవలీల—పోతున్నాడు.

దేశానికి ఈ దుర్గతి పోయేదెన్నడో, మనం హాయిగా ఊపిరిపీల్చుకునేదెన్నడో?

గత్యంతరమే జయప్రకాశ్ ప్రెసిడెంట్ పోటీ చేయగవలెనని మేము కోరడంలేదు. రాజకీయరంగ ప్రవేశానికి ప్రస్తావనగా అందుకే ఆయన రావలెనని మా కోరిక.

పాలించే పక్షంలో వున్నా, ప్రతిపక్షంలో వున్నా, స్వతంత్రుడుగా వున్నా ఆయన స్థాయివేరు, ఆయన ప్రతిభ వేరు. దానివల్ల దేశానికి అమితమైన ఉపకారం కలుగుతుంది.

ఇంక ఆయన రాజకీయరంగానికి, సర్వోదయం పేరిట, దూరంగావుండడం దేశానికి హితవుకాదు.

• • •

మన రాజకీయాలలో వక్రగతి నశించి, రాజమార్గరథం రాజిలవలెనంటే పాశ్చాత్య వంటివారలకు ప్రశంసాపత్రము అందవలెను. నిజంగా, పాశ్చాత్య వహిల్యాన! నీకివే మా జోహారులు! పదిరోజులపాటు పాలించి, పదకొండవరోజున బలంలేదనితెలిసి, క్షణం ఆలస్యం చేయక పదవికి త్యజించినావు! రెండవసారి యీ పని చేసినావు!

నీకంటె ముందుండిన హరిహరాయ మళ్ళీ ముందుకు వస్తున్నాడే పదవిలోకి రావాలని? పదవిలో వుండగా ఆశక్తి తిన్నపెట్టినవారి ఒత్తిడికి కాలికి మళ్ళీ పదవికి వస్తానన్నాడు. అది కాలేదనుకోండి, అది వేరేవిషయం.

అంతకూ మేము చెప్పవచ్చిందేమంటే రాజకీయపార్టీలు ఒక ఒప్పందానికి రావలెను— పరిపాలకుల సంఖ్యను తగ్గించి పాలకుల సఖ్యతను హెచ్చించడానికి!

ఇక పాశ్చాత్యకుదించిన జనసంఘీయుల చర్య ఎట్టిదో పరికింతాం. కాంగ్రెస్‌నుండి వచ్చిన దిపెక్షర్షను మంత్రిమండలిలోకి తీస్కోబోవడం వారికి గిట్టలేదు. నిజంగా ఇదేనా కారణం? ఆ ఆరామములు తమకు సంపదని మతాలవారై వుండడం కారణమని కొందరన్నారు; ఈ ఆరోపణను జనసంఘీయులు ఖండించారు. లిబరల్ దృక్పథాన్ని అవలంబించదలచిన జనసంఘంపై ఇకమీద అట్టి ఆరోపణలు రావడానికి అనసంఘీయులు కావియ్యరాదు.

• • •

మన రాజకీయాల అపూర్వమైన వక్రగతి: అపూర్వమైన ప్రదర్శనాలు బెంగాలులో, కేరళలో ప్రత్యక్షం. రెండు కమ్యూనిస్టు పార్టీలు హోరాహోరి పోరాడుతున్నవి. ఇందులో ఎవరుగెల్చినా ప్రభుత్వాలు పతనమవుతవి. ఇద్దరు ఓడిపోవడం అసంభవం. ఇక రాతీ? ఏమో?

కలహాలకుకారణాలడుగుతారా?వింటే పకపక నవ్వుతారు. చెప్పమంటారా?

బెంగాళంలో సేద్యానికి భూము ల్నాక్రమించుకోడానికి భూమిహీనులు వెళ్ళినారు ఒకపార్టీఆధ్వర్యాన్న రెండవపార్టీ (మంత్రి ద్వారా) నిల్చిందిగదా— ఇది భూమి ఆక్రమణగాదు, చేవలాక్రమణ! సర్కారువారి చేపల క్షేత్రంలో దొరంది చేపలు తీసుకపోయేవారిమీద చర్య తప్పు!

కేరళలో భేదాలేమిటో తెలుసుకుంటారా? కొందరి మంత్రులను అవినీతి విచారణలనుంచి తప్పించింది రెండుకు— మీ పార్టీవారు కనకనా? అని ఒకపార్టీ అన్నది. అది పిచ్చివళ్ళలు— ఆ ధోరణి మానకపోతే ఉభయులం కలిసివుండే ప్రభుత్వం నిల్వదు అని రెండవపార్టీ అన్నది. ఆ మీదట ప్రభుత్వ పతనానికి నీవు కారణమవుతావంటే నీవు కారణమవుతావని శపవట్లు!

ఇతరపార్టీలను ఆక్షేపించడానికి వీరిది ముందడుగు! తమలోతమకు ఇంత స్వల్పమైన భేదాలపై ఇన్ని రాద్ధాంతాలు! దీనికంతా హేతువు అసహనం! సహనంలేనిది రాజకీయం నడవదని తెలుసుకుంటే ఈ పార్టీల అంతర్యుద్ధాలలో కొంతమార్పు రావచ్చును. లేకుంటే ఈ విధంగానే సాగినన్నాళ్ళు సాగుతుంది.

కోట పంచాయతీ సమితి

టెండరు నోటీసు

ఈ దిగువపేర్కొన్న ప్రకారము, కోట పంచాయతీ సమితిలోవున్న కాలిరెడ్డిపాళెం సాంఘిక సంక్షేమ ప్రభుత్వ వసతి గృహములోయున్న ముప్పైమంది విద్యార్థులకు ఆహారపదార్థములు సరఫరాచేయుటకు సీల్డు టెండర్లు 15-7-1969 తేది సాయంత్రం 3 గంటల వరకు కోటబ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారిచే తీసికొనబడును.

వివరములు

(1) వసతి: కాలిరెడ్డిపాళెం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతిగృహం లోని ముప్పదిమంది విద్యార్థులకు బియ్యం, తదితర కావలసిన సరకులు సరఫరా చేయుట:

(2) ఒక్కొక్క విద్యార్థికి ఒక్కొక్క రోజుకు సరఫరాచేయవలసిన వస్తువులు.

1. బియ్యం	438	గ్రాములు.
2. పప్పు	44	,,
3. నూనె	17.5	,,
4. పాలు	8.8	,,
5. కూరగాయలు విద్యార్థి ఒకటికి	0-03 పై. ప్రకారము	

—ఇందుకు సరిపడు కట్టెలు చింతపండు, మిరపకాయలు, యరగడ్డలు తదితర మసాలవస్తువులతోసహా;

(3) సరఫరా చేయవలసిన కాలము 10½ నెలలు.

(4) చెల్లించవలసిన డిపాజిట్లు: రూ. 100-00 లు నూరు రూపాయలు.

(5) ప్రభుత్వమువారు ఒక్కొక విద్యార్థికి నిర్ణయించిన రేటు నెల ఒకటికి రూ. 20-00 లు.

టెండరు ఫారములు, తదితర వివరములు స్వయంగాగాని, పోష్టుద్వారాగాని కోట పంచాయతీ సమితి కార్యాలయము నుండి పొందవచ్చును. టెండర్లు 15-7-69 తేదీననే సాయము 4 గంటలకు బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరువారిచేగాని లేక వారి అనుమతిపొందినవారిచేగాని తెరువబడును.

టెండరు ఫారము ఖరీదు రూ. 5-10 లు డిపాజిట్టు సొమ్ము గవర్నమెంటు ట్రెజరీలో కోట పంచాయతీసమితి నిధికి చెల్లించి సదరు చలానాను టెండరుఫారముతో జతపరచి దాఖలు చేయవలయును. ఎన్నికైన టెండరుదారుడు రూ. 10,000/-లకు సాల్వెన్సీసర్టిఫికేటు దాఖలుచేసి, ఆహార వస్తువుల సరఫరాచేయుటకు 25-7-69తేది లోగా రూల్సుమేరకు అగ్రిమెంటు చేయవలయును.

టెండరును కారణములు తెలుపకయే నిరాకరించుటకు బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరు వారికి సర్వహక్కులున్నవి.

టి. గోపాలకృష్ణదాసు
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, కోట.

ప్రకటన

గూడూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 82/68 S. C. 160/67

వేముల చెన్నయ్య —వాది (D. H.)

పొన్నవూల మస్తానయ్య—ప్రతివాది(J.D)

యీ క్రింది షెడ్యూలు దాఖలు స్థిరాస్థిని డి. ము. గారి వలన కోర్టు ఆవరణములో తేది 4-8-69 బహిరంగముగా వేలము వేయబడును.

షెడ్యూలు

నెల్లూరుజిల్లా రాపూరుతాలూకా దేవరవేమూరు గ్రామంలో నెం. 14 పట్టా దాఖలా కొరుమట్ట సర్వే నెం. 167 విస్తీర్ణం. 7.10 సెంట్లులో 2.84 హెక్టార్లలో సదుపెట్టిన సగభాగము 3.65 or 1.42 హెక్టార్స్ సర్కారుపాట 750/-.

—ఎం. దశరథరామ్,
వాది అడ్వకేటు

GOOD NEWS

మా ఫ్రీ ట్రాన్సిస్టర్ స్కీములో ఈ నెల 1 తేదిన జరిగిన "డ్రా"లో నెం. 2035 రు గెలుపొందినది.

★ ★ ★

అన్ని మ్యాక్సు యూనిఫారం బట్టలు మావద్ద క్రమమైన ధరలకు - సరియైన రంగులలో లభించును.

Estd : 1944—Phone : 421.

మాడరన్ స్టోర్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు.

చెన్నై—మెట్టూరు—D. C. M. డీలర్లు

Rc-B-1. 2618/68. 4-7-69.

సూళ్ళూరుపేట పంచాయతి సమితి

టెండరు నోటీసు

★ ★ ★

ఈ దిగువ పేర్కొనిన ప్రకారము సూళ్ళూరుపేట సాంఘిక సంక్షేమ వసతి గృహము బాలికల హాస్టలుకు బియ్యము తదితర ఆహారవస్తువులు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు 15-7-1969 తేదిన సాయంత్రం 4 గంటల వరకు సూళ్ళూరుపేట బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వారిచే కోరబడుచున్నవి.

వివరములు - పనిపేరు:-

(1) 30 (ముప్పది) విద్యార్థులకు బియ్యం తదితర సరకులు సరఫరా చేయుట.

(2) ఒక విద్యార్థికి ఒకరోజుకు సరఫరా చేయవలసిన వస్తువులు: (1) బియ్యం 480 గ్రా. (2) పప్పులు 44 గ్రా. (3) నూనె 175 గ్రా. (4) పాలు 8 గ్రా. (5) కూరగాయలు ఒక విద్యార్థికి రూ. 0-03 పైసలు ప్రకారము.

పై సరకులు కావలసిన మిగిలిన వస్తువులు అనగా మిరపకాయలు, ఉప్పు, చింతపండు, దినుసులు, ఆవాలు, జీలకర్ర వగైరాలతో సహా అన్నివస్తువులు మొదటి తరగతికి చెందినవిగా వుండవలెను.

(3) సరఫరా చేయవలసిన కాలము 10 మాసములు అనగా 1-8-1969 తేది నుండి 15-5-1970 తేది వరకు.

(4) చెల్లించవలసిన డిపాజిట్టు రూ. 100/- లు.

(5) వ్యయము వారు ఒక్కొక విద్యార్థికి నిర్ణయించిన రేటు నెం 1-కి రు. 20/-

టెండరుఫారము తదితర వివరములు స్వయంగావచ్చి లేక పోస్టుద్వారా గాని సూళ్ళూరుపేట పంచాయతి సమితి కార్యాలయము, మేనేజరువారి వద్దనుండిగాని, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు వారివద్ద నుండిగాని ఆఫీసు పనిచేయుకాలములో పొందవచ్చును. టెండర్లు 15-7-69 తేది సాయంకాలం 4-30 గంటలకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరుచేగాని లేక వారి అధికారము పొందినవారిచేగాని టెండరుదార్ల సమక్షమున సమితి కార్యాలయములో తెరవబడును.

తరువాత సూళ్ళూరుపేట సబ్ ట్రెజరీలో సూళ్ళూరుపేట పంచాయతి సమితి నిధికి చెల్లించి సదరు చలానాను టెండరుదారుడు రూ. 10,000/- లకు సాల్వెన్సి సర్టిఫికేటు దాఖలు చేసి ఆహార వస్తువుల సరఫరా చేయుటకు రూల్సుమేరకు అగ్రిమెంటు చేయవలయును.

టెండరు ఏ కారణములు తెలుపకయే నిరాకరించుటకు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారికి సర్వహక్కులు వున్నవి.

జి. రాంపిచ్చిరెడ్డి,
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు,
సూళ్ళూరుపేట.

చిత్ర జగత్

★★★ మా మద్రాసు సినీవిలేఖరి ★★★

★ సినిమావారి కష్టసుఖాలు నాకు తెలుసు; ప్రభుత్వం చేయగలిగింది స్వల్పం-మద్రాసు ముఖ్యమంత్రి
★ మరో అంతర్జాతీయ చిత్రప్రదర్శన ఏర్పాటుకు భారతప్రభుత్వ సంకల్పం
★ నటుడు చలం స్వంతచిత్రం -సంబరాల రాంబాబు
★ తమిళంలో బంగారుగాజులు

సినిమా పరిశ్రమకు మద్రాసు ముఖ్యమంత్రి హామీ

మద్రాసు ముఖ్యమంత్రి మొదటినుండి సినిమాలవారు. శ్రీ కరుణానిధికూడ అణ్ణా దురైవలె నటుడు రచయిత, పైగా నిర్మాత. ఆయన సినిమా పరిశ్రమకు చేదోడుగా నిలవడం సహజే. కష్టసుఖాలు చెప్పిన-సినిమా కష్టసుఖాలు చెప్పిన-మనసినిమాలమంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ మాటలనమ్మి - తెలుగు సినిమావారు చెల్లిపోయారు. అది మన రాష్ట్రంసంగతి. ఏమయ్యా అన్ని అశలు పెట్టావు. ఇలా ముందావు అని అడిగే ధైర్యం ఎవరికీలేదు అడిగితే తెలంగాణా ఉద్యమానికి చందా అడుగుతాడు!

శ్రీ కరుణానిధి అవుట్ డోర్ లో షూటింగ్ జరిపేవారికి సహాయంచేశారు. రోజుకు ప్రభుత్వానికి చెల్లించవలసిన రుసుం రూ 300 నుండి రూ 100 కు తగ్గించారు. ఛేంబర్ ఆఫ్ కామర్సు సభలో సంచున్న వళంగా ఆ ప్రకటనచేసి, అది వెంటనే అమలులోకి వచ్చేట్లు చేశారు. అది కాంగ్రెస్ ప్రభుత్వంకాదుగా నాన్నడా కి!

పైగా చిన్న థియేటర్ల నిర్మాణానికి, అడిగినవారికి అడిగినట్లు లైసెన్సులు మంజూరుచేయమని జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వు చేశారు. సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందడం అంటే, పెద్ద చిత్రాల నిర్మాణం పెరగడంకాదు, చూచేవారికి అందుబాటులో థియేటర్లు ఏర్పాటు చేయడం. ఆ రహస్యం శ్రీ కరుణానిధి గ్రహించారు. ప్రతిపల్లె జనాభాకు ఒక థియేటర్ అంటే ఒక్కొక నియోజకవర్గానికి నగటున ఒక సినిమాహాలు వుండాలి. అప్పుడేఎక్కువచిత్రాలు తయారైనా, జనానికి అందుబాటులో వుంటాయి.

శ్రీ కరుణానిధి అన్నారు "నాకు రెండు పదుల సంవత్సరాలుగా సినిమావారితో సాన్నిహిత్యం వున్నది. వారి కష్టసుఖాలు నాకు తెలుసు. వారిసమస్యలు నాకు తెలుసు.. సినిమా చిత్రాలు నిర్మించాను. సంపాదించాను, నష్టపోయాను యింకా రుణ విముక్తుణ్ణి కాలేదు. కనుక అన్ని కష్టాలు నాకు తెలుసు. కానీ ప్రభుత్వం చేయగలిగింది చాల స్వల్పం. అవకాశం వున్నంతవరకు ప్రభుత్వం చేస్తుంది"

చిత్రోత్సవాలు

భారత ప్రభుత్వం మరోసారి, అంటే నాల్గవసారి, అంతర్జాతీయ చిత్రప్రదర్శనల పోటీలు ఏర్పాటుచేయ నిశ్చయించింది. వచ్చే డిసెంబరులో జరగవచ్చు. దాదాపు 40 దేశాలు ఈ పోటీలో పాల్గొనవచ్చు. ఒక్కొకదేశం ఒక కథాచిత్రాన్ని, ఒక వార్తాచిత్రాన్ని పంపవచ్చు. ఈ చిత్రాలు మూడురకాలు: పోటీచిత్రాలు, పోటీకిరాని చిత్రాలు, వ్యాపారచిత్రాలు. ఏ శ్రేణిలో గాని ఒక్కొక్క దేశం రెండు చిత్రాలను మాత్రమే పంపాలి. 1968 జనవరి 1 తర్వాత తయారై, మనదేశంలో నగర ప్రదర్శితంకాని చిత్రాలు మాత్రమే అర్హం. ఇతరదేశాలలో పోటీలకుపోని భారతీయ చిత్రాలు ఆ అర్హత కలిగివున్నాయి.

వచ్చిన చిత్రాలను ఒక కమిటీ పరిశీలిస్తుంది. ఆ తర్వాత తొమ్మిదిమంది అంతర్జాతీయ న్యాయనిర్ణేతలు పోటీ చిత్రాలనుచూస్తారు. ఈ న్యాయమండలిలో అధ్యక్షుడు, ముగ్గురు సభ్యులు భారతీయులు.

ఉత్తమ కథాచిత్రాలకూ వార్తాచిత్రాలకు కలిసి మొత్తం ఆరు బహుమతులుంటాయి ఈసారి 'నెమలి' విగ్రహాలను కాకుండా బంగారు, వెండి, కంచు 'నటరాజ' విగ్రహాలను బహుమతులుగా ఇస్తారు. 1965 తర్వాత యిప్పటికి మరలా చిత్రాల ప్రదర్శన జరిపే అవకాశం కలిగింది. పూర్వం భారతదేశంలో పోటీం నిరశించారు అనాటిపెద్దలు. ఢిల్లీలో ఏర్పాట్లు పరమ అధ్వానంగా ఉన్నాయి. ఈసారైనా ఏర్పాట్లు బాగా చేసి పరువునిలబెట్టుకోగలరో చూద్దాం.

సంబరాల రాంబాబు

'ఎదిర్ నీచల్' ఆధారంగా హాస్యనటుడు చలం తీస్తున్న సినిమా సంబరాల రాంబాబులో 'మనోరమ' తమిళ చిత్రంలోని తన భాగాన్ని, తానే తెలుగులో నటిస్తోంది. ఇందులో ఎస్. వి. రంగారావు మంచి మనసుగల లారీ డ్రయివర్... చలం పేద కాలేజీ విద్యార్థి... అనాథ.. వారికీ వీరికీ పనులుచేసిపెట్టి కడుపునింపుకుంటున్నాడు. శారద ఒక పిచ్చమ్మాయి.... గుమ్మడి రిటైరైన అధికారి. దలాన్ని ఆదరిస్తాడు. పద్మనాభం, గీతాంజలి వైష్ణవ దంపతులు.

రేలంగి, సూర్యకాంతం, కృష్ణకుమారి, చంద్రమోహన్, మిక్కిలినేని, ప్రభాకర రెడ్డి హేమలత— తారాబలం.

తమిళంలో బంగారుగాజులు

తెలుగు 'బంగారు గాజులు' చిత్రాన్ని శివాజీగణేశన్‌తో జూపిటర్ ఆర్ట్సు వారు తీస్తున్నారు. యోగానంద్ దర్శకుడు.

— —

ఎన్. టి. రామారావు నెల్లూరు ప్రోగ్రాం ఎందుకు రద్దైంది?

తుఫాను బాధితుల సహాయార్థం ఎన్. టి. ఆర్. గారు సపరివారంగా ఆంధ్ర పట్టణాల్లో నాటక ప్రదర్శనాదులిచ్చి బారీ ఎత్తున విరాళాలు పోగుచేయనున్నారని, తొలుత నెల్లూరులో కూడా వారి ప్రదర్శన వుంటుందని ప్రకటించబడింది. ఇప్పుడు తెలుస్తున్న దాన్నిబట్టి వారి ప్రదర్శన-పర్యటన కార్యక్రమం నుండి నెల్లూరు తొలగించబడినట్లుగా విశ్వసనీయంగా వినబడుతున్నది. ఎందుకు రద్దయిందో దురూహ్యంగా వుంది. అంటే - నెల్లూరులో అనుకొన్నంతగా విరాళాల కలెక్షనురాదనా? లేక నెల్లూరు జిల్లాలో ఆరాధకమండలి వారినుండి ఏదైనా 'సిగ్నల్' వెళ్ళిందా? నెల్లూరు నెరదాతలకు యిది చాలాకీపమైన అవకాశంగమే మిగతా పట్టణాల్లో ప్రోగ్రాములైనా జయప్రదంగా జరగాలని ఆశిద్దాం.

—మా. ప్ర. ని.

ప్రశ్నోత్తరావళి

పరి నాయుడుబాబు — కమ్మవారిపాళెం

ప్ర: ఈరోజులలో సినీరాయకులు అభిమాన సంఘాల పేరుతో డబ్బు తగలేస్తున్నారు.

జ: రాజకీయాల పేరుతో, ఎన్నికలకు కోట్లు తగలెయ్యడంలేదు? ఎవరి పిచ్చి వారి కానందం. ఇదీ ఒక వ్యసనమే!

ఖాదర్ హుసేన్ — కావలి

ప్ర: శ్రీమతి కృష్ణకుమారి నాగేశ్వరరావుగారైనా అడుకుంటారా?

జ: అమెరా! అతనితో పెళ్లాం చేదుకుంటున్నాడుగా. మరొకడు. అడుగోవడం ఎందుకు?

సందాని బాషా — కావలి

ప్ర: స్విమ్మింగ్‌సీన్‌లో ఒక నటి ఫోటోగ్రాఫర్ని డైరెక్టర్ని తప్ప మిగతా అందరినీ బయటకు పంపివేసిందట. కారణం?

జ: వారిద్దరు చాలు అనుకుని వుంటుంది.

ఎ. సుబ్రహ్మణ్యం — సూళ్ళూరుపేట

ప్ర: దేవికగారు అక్కినేనిగారితో....

జ: బాబూ, మీకు స్వంతంగా ప్రశ్న అలోచించడం కూడా చాతగాదు, ఎందుకీ కార్డులదండుగ. ఎవరో ఎక్కడోవేసిన ప్రశ్నలు కాపీచేస్తారా!

ఎ. సుధాకర్ — పొదిలి

ప్ర: నా అభిమాన తెలుగుచిత్రనటి విజయనిర్మల అడ్రసు?

జ: శేరాఫ్ కృష్ణ, 007

రాయుడు, ఏ. వి. ఎస్. — నెల్లూరు—2

ప్ర: మోకాళ్ళపైకి చీరలాగికాని, ఒక్కమాట మాట్లాడని హీరోయిన్లుగల 'గండికోట రహస్యం' పై మీ విమర్శ మాటలాను నానిందారు. నిరాశ చెందాను; కారణం?

జ: నిర్మాతలకు అదే అనుమానంవచ్చి నన్ను పిలవలేదు పోనీ టిక్కెట్టు ఎవరైనా చిత్రం విడుదల అయిన వెంటనే చూచి, విమర్శరాసి నాకు పంపకూడదూ! కొత్తచిత్రాలపై ప్రేక్షకులే విమర్శలురాసి పంపుతుండండి.

ప్ర: గతవారంలో రాజ్యనగరంలో, జరిగే ఆందోళనలకు ఒక ప్రముఖనటుడు పెద్దమొత్తం యిచ్చాడన్నారేకాని పేరు చెప్పలేదు అంటే మీకుకూడా మొహమాటమా?

జ: కాదామరి! అన్నట్లు మొన్న ఆరునెలలో గోల్డ్‌ఫోర్ షూటింగ్‌కువెళ్ళిన ఒక తారను విద్యార్థులు వస్త్రాపహరణం చేసి... .... అలాంటివి పేర్లురాస్తే ఏం మర్యాద .?

డి. సి. రామయ్య — కలిచేడు

ప్ర: ఈ మధ్య ఒక సినిమాహీరోకి గుర్రం పందాలలో మూడులక్షలువచ్చాయట. ఎవరు హీరో?

జ: నిజంగా వస్తే పేపర్లకు వార్త వచ్చేదే, బహుశా పోయివుంటుంది.. గుర్రం పందాలలో డబ్బు పోగొట్టుకున్నవారే ఎక్కువ.

డి. మాధవకృష్ణ — ఏరువూరు

ప్ర: మహాభారతంలో కథానాయకుడెవరు?

జ: శ్రీకృష్ణుడు

దయాకరరెడ్డి — బుచ్చి

ప్ర: 'దిగ్నారిమనసులు' ఆగిపోయిందట.

జ: పేరీ మీపూర్వో బయల్దేరింది. అదేనా ఆశ్చర్యకరమైనది.. అంతే వంగతులు.

—

ప్రశ్నలు పంపవలసిన చిరునామా

★

Zamin Ryot - Cinema Correspondent,
12 B-Subba Reddy St.,
MADRAS-33.

నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

E. P. 147/68. O. S. 190/67.

డి. చెందురామయ్య — వాది.

పోదారెడ్డి బాలకృష్ణారెడ్డి —ప్రతివాది.

పై నెంబరులో ప్రతివాదికి చెందిన ఈ క్రింది షెడ్యూలు దాఖలాఅస్తిని 11-8-69 తేదిన పగలు పై కోర్టుఆవరణంలో బహిరంగముగా వేలం వేయుదురు. కనుక పాటదారులందరు పాల్గొనవచ్చును. 29-6-64 తేదిన ప్రతివాది వ్రాసియిచ్చిన ఆయకట్టత్వం బాకీ తీరినట్లు తెలియుచున్నందున లోబడ నవసరములేదు

వాది కృయము రూ. 2000/- లు.

అమివాక్యయం రూ. 2560/- లు.

షెడ్యూలు:- నెల్లూరు రి. డి. జిల్లా, నెల్లూరు తా॥ ముత్తుకూరు స. రి. లో చేరిన పూడివర్తి గ్రామంలో ప్రతివాదికి చెందిన కోరుమాగాణి నెం. 48 రు పట్టా దాఖలా నెం. 348/2 రు, సర్వేనెంబర్లో యె 3-18 టులో యె 0-64 టు లేక (0 . 256 హె.) హద్దులు:- [తూ] పారుదల కాలవ [ద] పోదారెడ్డి బాలకృష్ణారెడ్డి [ప] పోదారెడ్డి సుందరరామిరెడ్డి [ఉ] కొఱ్ఱు లక్ష్మయ్య. ఈ హద్దులలోని భూమి సమస్త పారుదల యీజిమెంటు హక్కులతో సహా.

—కె. ఎ. ఎస్. గుప్త—వాదిఅడ్వకేటు

ఆత్మకూరు డి॥ ము॥ కోర్టులో

అసలు నెం. 16/1969 రు.

పెండేల నరసయ్య —వాది.

గుర్రం చంద్రయ్యవగైరా —ప్రతివాదులు.

D-3 గుర్రం నారాయణ, D-4 గుర్రం రామచంద్రయ్య గారలకు:- ఈ నెంబరున వాది మీ వగైరామీద ప్రోనోటు బాబతు రూ. 3288/- లు రాబట్టుకొనుటకు దావా యున్న మీ కటుంబాస్తిని పోలటచి కోరి ఐ. ఎ. నెం. 178/69 రు పిటిషనుయున్ను దాఖలుచేసినందున 2-8-1969 తేది పై కోర్టులోహాజరై మీ కేగల అక్షేపణలు తెల్పుకొనవలెను లో మీ పరోక్షమున తీర్మానించెదరు.

—వి. వి. సుబ్బారావు—వాదిఅడ్వకేటు.

పల్లెలు

చంద్రశేఖరపురం కొత్త ప్రెసిడెంటు

పదకొండేళ్లు నిరాఘాటంగా ప్రెసిడెంటుగా వున్న వ్యక్తి కూడా, అవిశ్వాసంతో పదవీచ్యుతుడు కావలసి రావడమనేది సంతోషకరమైన విషయం కాదు. పాపం, చంద్రశేఖరపురం సర్‌పంచి శ్రీ కానపాటి నారాయణస్వామిగారికి ఆ దుర్గతి తప్పలేదు. పరిస్థితిని అంతవరకు ఎందుకు రాద్దుకోవాలి? అవిశ్వాసం అనేమాట వినబడగానే, మానేగుంటపాడు ప్రెసిడెంటులాగే, రాజీనామా గోకి పారేస్తే దించిపారేసే ప్రసక్తేలేదుగదా!

ఆ నారాయణస్వామి స్థానంలో అధ్యక్షుడుగా జూన్ 27 తేది సమావేశంలో శ్రీ దమ్ము వేమయ్య అనే హరిజనుడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినాడట. గాంధీ శతజయంత్యుత్సవ సంవత్సరం కాబట్టి హరిజనులకి అవకాశం లభ్యం జరిగిందట. ఈ ఎన్నికకు మొదట మే 16 తేది నిర్ణయించబడింది. కాని ఎన్నికకు వచ్చిన సభ్యులపై దౌర్జన్యం జరపబడి, ఆరోజు ఎన్నికే వాయిదా పడిందట. మొన్నకూడా 144 సెక్షన్ విధింపబడి, గట్టి రిజర్వు పోలీస్ బందోబస్తుతో ఎన్నిక జరిగింది. దౌర్జన్యం జరిగినా, వాయిదా పడినా అభ్యర్థి పాతాయన పోక తప్పలేదు. కొత్తాయన రాక తప్పలేదు!

చిక్కపోయినా పరిటికంపు పోలేదన్నట్లు, ప్రెసిడెంటు పదవిపోయినా, నారాయణస్వామిమీద ఆరోపణల మాత్రం పోవడం లేదు. పంచాయతీ ఆఫీసు దహనం, ధన దుర్వినియోగం విషయంలో విచారణ జరగవలసి వుందని అనుకుంటున్నారు.

వెంకటగిరి విషయం

ఇది పాతవార్త. అయినా వినదగినదే ఇది అవిశ్వాసాల సీజనుగదా! అటువంటిదే వెంకటగిరిలో కూడా తలెత్తి, నందడి లేకుండా నమసిపోయింది.

సమితి ఉపాధ్యక్షుడు శ్రీ పెట్లూరు రాఘవరెడ్డిమీద అధ్యక్ష వర్గం అవిశ్వాసం ప్రతిపాదించడానికి సన్నద్ధమైనదట. ఆ సంగతి తెలుసుకున్న శ్రీ రాఘవరెడ్డి వాళ్ళకు ఆ అవకాశ మివ్వలేదట; తానే రాజీనామా పంపివేశాడట. బలంలేనప్పుడు వుత్తమమైన మార్గం అది. ఈ విషయంలో మాత్రం సరైన నిర్ణయానికి వచ్చాడు రాఘవరెడ్డి. అందుకు ఆయనను అభినందిస్తున్నాము.

రాఘవరెడ్డి మొదటినుండి వెంకటస్వామిరెడ్డి వ్యతిరేకి. ఆ వ్యతిరేకత రాఘవరెడ్డిని రాజాగార్లకు సన్నిహితం చేసింది. కాని ఆ సాన్నిహిత్యం చాలకాలం నిలువలేదు. రాజాగార్ల వ్యతిరేకత రాఘవరెడ్డిని వెంకటస్వామిరెడ్డి చెంతకు చేర్చింది. ఇప్పుడుచూస్తే రాఘవరెడ్డి మూడవవాడిగా కనబడుతున్నాడు. పాడు రాజకీయాలు మనుషులను ఎంత తల్లకిందులు చేస్తాయో చూడండి! రాఘవరెడ్డి లోతుమనిషి కాడు, అమాయకుడు; రాజకీయాలకు తగనివాడు.

— —

లోకవృత్తం

(3 వ పేజీ కొరవ)

ఉద్ధరించకుండా ఇది ఊరుకోలేదు. ఇది ఎంత సంపన్నంగా, శక్తివంతంగా (రమారమి సమృద్ధిగా, కొన్ని తేడాలతో) వున్నదంటే తన సంపదనుబాది మరొకరిని పోషించు కోగలదు. అందువలన రెండింటిలో కొద్దరకు జాతీయ కార్యక్రమమైపోయింది. ఇక ఈ రెంటికి సంబంధమైన ప్రపంచాలుగాక మూడవ ప్రపంచం ఒకటి మెరుపుతో మెలుగుతున్నది. ఈ రెంటి పక్షం అలోకానికి తెలిసిపోయింది ఊరకరారు మహానుభావులు— అని అందరికి స్పష్టమైనది. ఈ రెంటిలో ఒకవైపు తేలి నరకానవైపు జగడం చేయడానికి ఏ దేశం సిద్ధంగాలేదు. ఈ రెంటికనబాధమైన సీమలలోనే ఈ తయారీలేదు.

· · ·

ఈ రాజ్యాల దోరణికి జపాను, దాని ప్రస్తుత స్థితిగతులను పరిశీలించండి. తనమీదకు ఎవరైనా దూకితే కాపాడే భారాన్ని జపాను అమెరికా మీద వుంచింది. పారిశ్రామికంగా అమెరికాతో భాగస్వామి అయినది లాటిన్ అమెరికాలో పారిశ్రామిక వ్యాప్తిలో జపాను కోరబడింది. ఇదంతా వుంటూ వుండగానే సోవియట్ యూనియన్ (రష్యా) కొర్కె సైబీరియా అభివృద్ధిలో జపాను పాల్గొంటున్నది. నిశ్శబ్దంగా యిదంతా జరిగిపోతున్నది.

ఇప్పుడు ఆ జపాన్ మనల్ని ఉద్ధరించబోతున్నది. మనం వ్యవసాయంలో, పరిశ్రమలలో ఒక దారిన పడినట్లు ఆ సీమ గుర్తించింది. ఇదే సమయమని, లాభసాటి బేరానికై దిగుతున్నది. ఐతే మనమెందుకు జపాను వెంట పడుతున్నాం?

దూరపు కొండలు నునుపా? అంతాంత దూరాలలోని సీమలు మనకు సాయంచేసేటప్పుడు ఎన్నో చిక్కులు వస్తున్నవి. కేవలం వారి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడి మనం వుండడం కష్టం. మనకు దాపునవున్న జపాన్ సాయం, అటువంటప్పుడు, దొరికితే ఎంతో మేలుగదా? మన భాష జపానుకర్థమైనది, జపాన్ భాష మన కర్థమైనది! ఇన్నాళ్లూ అర్థంకాలేదు- అవసరం అంతగా లేకుండెను గనక!

ఇటువంటి జపాన్‌తో మనం జాగ్రత్తగా వుండవలెను. హిందీ- చీనీ భాయ్ భాయ్ బదులు హిందీ - జపానీ భాయ్ భాయ్ అనే నినాదాలు గుడ్డిగా వేయరాదు. మెలకువతో మెలగవలెను. జపానుకు మనతో ఇందాక చెప్పిన అవసరమున్నా, మన పోటీ అంటే భయంకూడా వున్నది. కొన్ని వస్తువుల తయారీలో తనతో మనం పోటీపడేవరకు మనకు తాను సాయపడుతుందా?

ఇవన్నీ చిక్కు సమస్యలు. ఇటువంటి గొడవలు చాలా వస్తవి. మనం జాగరూకులమై వుంటే జపాన్‌తో మన సంబంధం ఫలప్రదం కావచ్చును.

— —

రైతులోకం

(4 వ పేజీ కొరవ)

వుండాలి. లేకుంటే రైతాంగంలో వుత్సాహం నశించడం కాదు; రైతాంగమే చితికిపోతుంది. ఆర్థికంగా రైతులేవ లేకుండాపోతే, దేశమే దుస్థితిపాలు కాక తప్పదు. చిత్తూరు రైతు కోరినట్లు, వుత్పత్తి-ధరలమధ్య సన్నిహిత సంబంధంలేనిదే, సమన్వయ విధానం అమలు జరగనిదే రైతూ బాగుపడడు; దేశమూ బాగుపడదు. రైతు తనబలాన్ని ప్రదర్శించుకోనిదే, తన శ్రేయాన్ని కాపాడుకోలేడని హెచ్చరిస్తున్నాము. ఈ సంవత్సరమైనా చెరకు, బెల్లం వుత్పత్తి దారులకు గత సంవత్సరం వచ్చినదగ్గరి, కలిగిననష్టం కలుగకూడదని కోరుకుంటున్నాము. రైతులవద్ద వున్న బెల్లం నిల్వలు న్యాయమైన ధరకు విడుదలయ్యేట్లు చూడడం ప్రభుత్వ ధర్మమని మనవి చేస్తున్నాము. రైతులు సంఘటితమై, నోరెత్తి అడగడం నేర్చుకొంటేనే ముక్తి!

— —

పంచాంగం

జులై 15 తేదీమొదలు ఆగష్టు 13 తేదీవరకు ఆషాఢ మాసము.

పునర్వసుకార్తె

జులై 5 తేదీ తెల్లవారుజాము 4-25 మొదలు 19 తేది తెల్లవారుజాము 5-18 నిమిషములవరకు పునర్వసు కార్తె.

జులై తిథులు

12 శని	త్రయోదశి	మ.	2-48	గం.ని.
13 ఆది	చతుర్దశి	సా.	4-29	,,
14 సోమ	అమావాస్య	సా.	6-17	,,
15 మంగళ	ఆషాఢ			
	శుద్ధ పాడ్యమి	రా.	8-05	,,
16 బుధ	విదియ	రా.	9-46	,,
17 గురు	తదియ	రా.	11-09	,,
18 శుక్ర	చవితి	రా.	12-14	,,

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

— —

ముఖ్య ప్రకటన

★ ★ ★

6-7-69 తేదినాడు నెల్లూరు జిల్లా ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్సు అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఆర్. సంపూర్ణంగారి అధ్యక్షతన జరిగినది 120 మంది సభ్యులు హాజరైనారు. సదరు సమావేశంలో జిల్లా యూనిట్ కార్యదర్శి యస్. బాబురావుగారు రాజీనామా ఇచ్చారు. కాబట్టి ఇంతకు ముందుగాని, ఇకమీదటగాని జిల్లాలోని పి. యం. పి. సభ్యులె రైనా బాబురావుకి చెల్లించిన డబ్బువిషయమైగాని చెల్లించబోయే డబ్బు విషయమైగాని జిల్లాయూనిట్ బాధ్యత వహించదు. కాబట్టి యికమీదట డబ్బువిషయమైగాని, వుత్తర ప్రత్యుత్తరములుగాని జిల్లా నూతన కార్యదర్శి బి.వి. శేషారెడ్డి, ముత్తుకూరుపొన్న (నెల్లూరు తాలూకా) గారికో జరపగోరుచున్నాను.

ఇట్లు - ప్రెసిడెంటు,

బి. యస్. రెడ్డి,

జిల్లాయూనిట్.

అలిండియా పి. యం. పి. అసోసియేషన్.

వేలం ప్రకటన

నెల్లూరుతాలూకా నెల్లూరుగ్రామ కాపురస్తులు శ్రీ లగడపాటి సుబ్బరామయ్యగారి సమిష్టి కుటుంబమునుండి రావలసిన యిన్‌కంటాక్సుబాకీ రు. 5808-00 లు మరియు వడ్డిఖర్చులు వగయిరా వసూలు చేయునిమిత్తం సదరు శ్రీ లగడపాటి సుబ్బరామయ్యగారి కుమారుడు శ్రీ లగడపాటి కొండయ్యనాయుడుగారి స్వాధీనానుభవములోనున్న ఈ దిగువ దరాస్తి 24-7-69 తేదిన మధ్యాహ్నం 12-30 గంటలకు నెల్లూరుగ్రామంలో ఇన్‌కంటాక్సు ఆఫీసు వద్ద ఇన్‌కంటాక్సు ఇన్‌స్పెక్టరు టాక్సు రికవరీస్క్వాడ్, నెల్లూరువారిచే బహిరంగముగా వేలంవేయబడును.

ఆస్తివివరం: 1957 మోడల్ లేల్యాండు బస్సు నెం. ఎ. పి. జి. 291, షుమారు విలువ రూ. 15,000 లు.

పాటయందు పాల్గొనదలచినవారు యితర వివరములను వేలం అధికారినుండి పొందవచ్చును.

—.పి. శ్రీరామమూర్తి,
టాక్సు రికవరీ ఆఫీసరు, విజయవాడ.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 15-00.
6 మాసములకు	రు. 8-00.
విడిప్రతి	0-30 పై.

N. B. K. R. Science & Arts College,
Vidyanagar P. O. Gudur Tq,
Nellore Dist.

TWO YEAR INTERMEDIATE COURSE
(TELUGU MEDIUM)

The College offers instruction for Intermediate course with the following combinations:—

1. Mathematics	—	Physical Sciences
2. Biology	—	Physical Sciences
3. History	—	Economics — Civics
4. English or Telugu	—	History — Civics
5. English or Telugu	—	House-hold arts — Fine Arts
6. Economics	—	Geography—Civics

Application form and prospectus can be had from the Principal, on payment of Rs 5/- (Five only)

Admissions commence from 16-7-1969.

N. Janardhana Reddy,
Correspondent.

ద్వారక
మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు
టెక్‌స్టయిల్ షోరూము
(చంద్రభవన్ ప్రక్కన)
ట్రంకురోడ్డు—నెల్లూరు.

1. నెల్లూరులో గవర్నమెంటు వారిచే అనుమతింపబడినది.
2. ఇచ్చట మఫత్‌లాల్ గ్రూప్‌వారి పదకొండు మిల్లులలో తయారయిన సమస్త వస్త్రములు ప్రథమముగా వచ్చును.
3. మిల్లువారు, గవర్నమెంటువారు నిర్ణయించిన రేట్లకు యిచ్చట లభించును.
4. మీరు వస్త్రములు కొనునపుడు మిల్లువారు యిచ్చియున్న ప్రైజులిస్టు చూచుకొని కొనండి.

విద్యానగర్‌కు వినూత్న ఆకర్షణ
"హిల్ వ్యూ"
(రెస్టారెంటు)

★ చవులూరు పదార్థాలు
చలువలూరు పానీయాలు
కమ్మని విందుభోజనాలు
రమ్మని ఆహ్వానిస్తున్నాయి ★

రండి — విచ్చేయండి — పరిశుభ్రతను పరిశీలించండి
ఆదరణను — అప్యాయతను అందుకొనండి



వివాహమునకు — ముందు—వెనుక
పోయిన యవ్వనమును తిరుగా పొందండి.

మీవ్యాధి ఏ రకమైనను దిగులుపడవద్దు- పురుషత్వం తక్కువ ఇంద్రియబలహీనత, బాల్యంలోవృద్ధత్వం, స్వప్నస్ఖలితం, శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలితం, మూత్రంలోఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు, శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరిగారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరిడిస్పెన్సరి, కో-ఆపరేటివ్ బ్యాంకు ఎదుట 16/112, ట్రంకురోడ్డు-నెల్లూరు

హైదరాబాదులేఖ

(మొదటిపేజీ తరువ)

గాము, అమరులుగాను వుండిపోవలసి-దే నన్న భావంకూడా వుంది. ఈ విషయా్ని ఢిల్లీ వాయకులు గమనించారు. కాంతి శ్రద్రతలు చిర్పడినా, నెల్లిపోతాన ముఖ్య మంత్రి చెప్పడం, పార్టీ నాయకత్వంలో మార్పుకినుకరావాలని కాంగ్రెసుపార్టీ తీర్మానించడం, ఈ తెలంగాణా మేధావుల్లో ఇతర వర్గాల్లోనున్న భావాన్ని గుర్తించి నందువల్లనేనని వేరే చెప్పనక్కరలేదు. అలా గుర్తించినవ్వుడు, వెంటనే ఆ మార్పు లోపం వ్యయిత్నమెందుకు చేయకూడదు? ఈ వాడైనా లేపైనా ఆ వ్యయత్నం బ్రహ్మానందరెడ్డిగారి తోడ్పాటుతో బలగ వర్చించే కదా. మరి జాగుచేయడ మెందుకు? వి. వి. రాజా వ్యక్తులు ఇలా ఆలోచిస్తున్నారు. అయన్ను పి విధంగానైనా వదిలించుకోవాలని కాదు అలా అనడం; ఆంధ్రప్రదేశ్ సమైక్యతా రక్షణకు అవసరమని గుర్తించిన మాత్రాను ఎందుకు వ్యవేశపెట్టకూడదు; అలస్యం జరిగినకొద్ది పరిస్థితి చేయిజారి పోవడం లేదా అని వారు వ్యక్తిస్తున్నారు.

శంకు మార్కు

ధోవతులు
లుంగీలు
చేతిగుడ్డలు
ఖద్దరుషర్టింగు
ఖద్దరుచేతిగుడ్డలు
వచ్చివున్నవి.

సిటీడ్రెస్ హౌస్
ట్రంకురోడ్డు—నెల్లూరు
ఫోన్ : 444.

ఇంటి స్థలము అమ్మబడును

నెల్లూరువెంకటరాహావుగారిలోని ఆఫీస్ కేటు యం. మల్లిఖార్జునరావుగారి ఇంటి ఎదురుగావున్న 45 అంకణముల ఖాళీ స్థలము అమ్మబడును.

: వివరములకు :

పెళ్లకూరు సుందరరామరెడ్డి,
జేమ్సుగార్డెన్ - నెల్లూరు—2.

నోటీసు

నెల్లూరు కావుర స్తులు:- (1) Md మీరామోదీన్ (2) హాకీమహమ్మద్ గౌస్ మోదీన్‌గారలు ఇందువల్ల యావన్మందికి తెలియజేయుట యేమనగా:- మేము యిద్దరము నెల్లూరు దిన ఐదారులో వుండు "ఐవారన్‌హాల్" వస్త్రాలాంగడి భాగస్తులము. మా అన్నదమ్ముడు M A. బాలిట్ అందులో యిట్టి హక్కుగాం ఉండి వదిగాని వున్నదిగాలేదు పిదుద్దేశ్య ముతోనో నదరు M.A. బాలిట్ తన ఖుమారై వివాహవత్రికలలో కాసు అందులో పార్టనర్ అని వ్రాయించిన్ని తన మామగారు అబ్దుల్ రహిమాన్‌బాబుగారి పేరట వ్రాయించిన వత్రికలలో కాను "ఐవారన్‌హాల్" ప్రొవ్రయిటర్ అయినట్లును వ్రాయించి అచ్చువేయించివున్నాడు నదరు విషయము వాస్తవముకాదనిన్ని, అతనికి అందులో యేలాటి హక్కు లేదనిన్ని తెలుపడమయినది.

ఇట్లు,
"ఐవారన్‌హాల్ పార్టనర్స్"
(1) Md. మీరామోదీన్,
(2) HMd. గౌస్‌మోదీన్.

నెల్లూరు జిల్లాపరిషత్—ఉద్యోగములకు—ప్రకటన

ఆర్. సి. నెం. ఎ4 405/69 9-7-69 తేది

నెల్లూరు జిల్లాపరిషత్ యాజమాన్యములోను మరియు పంచాయతీ సమితిలలోను వర చేయుటకు ఈ క్రింది వివరించిన ఉద్యోగములకు 20-7-1969 తేది సాయంత్రము 5 గంటల లోపుగా దరఖాస్తులు కోరబడుచున్నది.

అయా ఉద్యోగములకు నిర్ణయించబడిన వయఃపరిమితి, విద్యార్హతలు కల వారుమాత్రమే దరఖాస్తులు పెట్టుకొనవలయును. అట్టివారిని పిలిచినపుడు వారి స్వంతఖర్చులతో నెల్లూరు జిల్లాపరిషత్ సెక్రటరీ ఎదుట ఇంటర్వ్యూకు హాజరుకావలయును.

దరఖాస్తులు ఈ క్రింద నమూనాలోయబడిన ఫారములో తెల్లకాగితము (అరస్టాంపుపైన) మీద వివరములు పూర్తి చేసి వంపవలయును.

— దరఖాస్తు ఫారము —

"..... .....ఉద్యోగమునకు దరఖాస్తు"

(ఉద్యోగము పేరు వ్రాయవలయును)

1. దరఖాస్తుదారుని పూర్తి పేరు (in block letters)
2. తండ్రి పేరు
3. వస్తుత చిరునామా (Present Address)
4. శాశ్వత చిరునామా (Permanent Address)
5. వుట్టిన తేది — స్థానము
6. విద్యార్హతలు (1) జనరల్ (2) ప్రొఫెషనల్
7. కులము — తరగతి :-

(షెడ్యూలు కులము-షెడ్యూలు జాతులు గవర్నమెంటువారిచే నిర్ణయించబడిన)G. O. Ms. No. 1880 - Edn. - IInd Dept. తే 29-7-66 ది) వెలువరించిన జాబితాలో చెందియుండిన వాటి వివరము మాత్రం).

8. గడచిన 5 సంవత్సరములలో అభ్యర్థి ఒకవేళ కంటె మించి నివసించిన వ్యత్యాసము, వాటి పూర్తి చిరునామా
9. ఇదివరలో యేదైన ఉద్యోగము చేసియుండినయెడల వాటి వివరములు
10. దరఖాస్తు రుసుము రూ 5/- లు చెల్లించినయెడల చెల్లించిన చలామసంఖ్య, లేని ఎడల మినహాయింపు వాటి వివరములు (దరఖాస్తురుసుము చెల్లించని యెడల దానికి కారణములు)

దరఖాస్తుదారుని సంతకము.

వ్యక్తి దరఖాస్తు యీ క్రింద వివరించబడిన పత్రములు కలిగియుండవలెను.

(1) వయస్సు, విద్యార్హతలు, తదితర యోగ్యతలను దృవపరచు పత్రము యొక్క నకళ్లను గజిటెడ్ అధికారువారిచే ధృవీకరించబడిన నకలు.

(2) దరఖాస్తు రుసుము రూ. 5/- లు నెల్లూరు జిల్లాపరిషత్ పేరుపై నెల్లూరుజిల్లాలోని యే వ్యక్తుత్వపు జిల్లాలోనైన చెల్లింపు వదరు డ్రాఫ్టు (Original) దరఖాస్తుకు జతపరచి పంపవలయును. ఇతరజిల్లాలకు పంపించిన దరఖాస్తుదారులు వైనుమును ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారా వెల్లూరు జిల్లాపరిషత్తు సెక్రటరీవారిపేర చెల్లింపు వదరు పోస్టల్ ఆర్డరును జతపరచి పంపవలయును. దరఖాస్తురుసుము ఎట్టికారణములచేతగాని వాపసు యివ్వబడదు.

(3) షెడ్యూలు కులములకు, షెడ్యూలు జాతులకుచెందిన అభ్యర్థులు సర్టిఫికేటు పైవరఖాస్తు రుసుము చెల్లించనవసరములేదు. కాని అట్టివారు షెడ్యూలు కులములకు లేదా షెడ్యూలుజాతులకు చెందుదురని దృవపరచు 'కమ్యూనిటి సర్టిఫికేటు' రెవిన్యూ డిపార్టుమెంటు తహసిల్దారు వ్రాసిన తక్కువగాని అధికారుచేత పొంది వదరు ఒరిజినల్ (Original) సర్టిఫికేటును దరఖాస్తుతో జతపరచి పంపవలయును.

పైన తెలియజేయబడిన విధముగ దరఖాస్తులను నెల్లూరు జిల్లాపరిషత్ సెక్రటరీవారిపేర 20-7-69 తేది సాయంత్రము 5 00 గంటలలోపుగా నెల్లూరు జిల్లాపరిషత్ కార్యాలయమునకు చేరునట్లు పంపుకొనవలయును.

అసంపూర్తి దరఖాస్తులు, నకలులలో చేరిన దరఖాస్తులు, అపెన్డుచేయబడని నకళ్ళు కల్గిన దరఖాస్తులు దరఖాస్తురుసుము చెల్లించని దరఖాస్తులు నిర్ణయించిన జతపర్చని దరఖాస్తులు యోగ్యతారహిత్యమైన దరఖాస్తులు నిరాకరించబడును. నిరాకరించబడినట్లు అభ్యర్థులకు తెలియజేయబడదు. ఇందు విషయమై ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడవు

జిల్లాపరిషత్తు సెక్రటరీవారిచే సెలక్టుకాబడినవారే సెలక్టుకాంతా ఎప్లాయిమెంటు ఎక్సేంజి ద్వారావచ్చి జిల్లాపరిషత్ నందలిలోగాని, పంచాయతీ సమితులలోగాని వ్యక్తుత్వము తాత్కాలికముగా (Temporary)గా వంచేయబడుటకూ దరఖాస్తులు సైతం విధముగానే పంపుకొని సెలక్టుకమిటీవారే సెలక్టుచేయవలయు లేకున్న అట్టివారు ఉద్యోగమునుండి తొలగించబడుదురు.

ఒక ఉద్యోగమునకు సెలక్టుచేయబడిన అభ్యర్థిని సెలక్టుచేసి లగాయతు ఒక సంవత్సరములోపుగా ఉద్యోగములో నియామకమునకాకపోయిన నదరు అభ్యర్థులు తమ సెలక్షన్‌ను కోల్పోవుదురు.

వరుస :— షెడ్యూలు కులములకు 14%
షెడ్యూలు జాతులకు 4%
అంగవైకల్యములవారికి 3%

ఉద్యోగములలో రిజర్వేషనుకలదు.

వరుస నెం	ఉద్యోగము పేరు	జీతము—స్కేలు	1-7 69 తేది జి వయః పరిమితి	విద్యార్హతలు	ఖాళీయుండబడిన ఉద్యోగముల సంఖ్య
1.	డ్రస్సు టీచర్లు సెకండరీగ్రేడు ఎలిమెంటరీ పాఠశాలలకు	రు. 80-4-100-5-150	18 సం॥ నిండి 55 సం॥ మించకుండ యుండవలయును.	ఇంటర్ సెకండరీగ్రేడు బి బి. సి పొందియుండవలయును	8
2.	కుట్టు టీచర్లు (స్త్రీలు)	రు. 80-4-100-5-150	దిటో	సూయింగ్ (Sewing) మరియు నిడిల్‌వర్క్ (Needle works) యందు వయ్యర్‌గ్రేడు మరియు బి బి. సి. పొందియుండవలయును.	6
3.	ఆయుర్వేద కంపౌండర్లు	రు. 70-2-100	18 సం॥ నిండి 30 సం॥ మించకుండ యుండవలయును	ఆయుర్వేదసిద్ధమ్ అవ్ మెడిసన్‌లో క్వాలిఫైడ్ కాంపౌండర్ల డిప్లొమా పొందియుండవ యును.	4

—(సం) ఎం. సెబాస్టియన్ రాజు — సెక్రెటరి.

చిన్నారుల **లివర్‌కూల్** పెద్దల లివర్, స్లీప్లీన్ వ్యాధులకు



మీ రోగికి

ఆకలి తక్కువగా వున్నను, నక్కసంగా విరేచనము కాకున్నను, లోభ్యకముగా నున్నను, పొట్ట ఉబ్బరముగానున్నను, లివరు కక్కసంగా వుండేయడం లేదని అనుమానించవచ్చును.

జమ్మివారి "లివర్‌కూల్" ను ఉపయోగించండి.

తీర్థశక్తి పెంపొందించును. విరేచనము నక్కసంగా యేర్పడును విద్ధ యిసుగుటను పాకువడును. లివరును రక్షించును. లివరు జబ్బెక్షీ మీద పనిచేయును — వివరములకు:-

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు
1-8-523/18-ఎ. చిక్కడపల్లి (స్వరాజ్‌హోటల్ వెనుక)
ముషీరాబాద్ (పోస్టు) హైదరాబాద్—20. (అం. ప్ర.)

జమ్మివారి కింది ఔషధములను వాడండి.
మిల్క్ ఆఫ్ మెగ్నీషియా: గ్యాస్‌నుపోగొట్టి మలవిసర్జనము నిచ్చును.
హూకో:- కక్కాయి దగ్గులకు.
న్యూట్రోబో: ఆకలిని పెంపొందించి, తీర్థశక్తి పెంచు టానిక్.

N. V. R. M. Basic Training School,
Vakadu, Nellore Dt.

Applications for admission into the Senior Basic Training during the year 1969-71 are invited from the deserving candidates so as tor each this office on or before 18-7-69.

Qualifications for admission

Candidates who have secured eligibility either to study University courses of study or entry into Public Services. Preference will be given to those who got higher qualifications according to merit. Those who have passed XI class or XII class, failed in Higher Secondary and Multipurpose Schools are not eligible for admission. Applications should be in the prescribed form.

N. JANARDANA REDDY,
Correspondent,
N. V. R. M. Basic Training School,
VAKADU.

Edited. Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170 Thiruvaluvar Street, Nellore (A P.)